WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, సెప్టెంబర్ 07, 2024 | సంపుటి - 20 | సంచిక 357 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated in TS and AP from Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన



02

**న్యూఢిల్లీ, నినాదం:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది.



పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు నినాదం వినాయక చవితి శుభాకాంక్షలు

### సెలవు

వినాయక చవితి సందర్భంగా నేడు(శనివారం) నినాదం కార్యాలయానికి సెలవు. కావున ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.





# ఇంజనీర్ భారీ చేతివాటం

- సొంత ఖాతాకు రూ.1.92లక్షలు బదిలీ ?
- బాదేపల్లి గోదాం రుణ ఖాతా నుండి బదిలీ ?
- గోదాముల నిర్మాణాల్లో రాజీపడేందుకేనా?
- ఒక్కొక్కటిగా బయట పడుతున్న అక్రమాల లీలలు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్6(నినాదం):**

గోదాములను నిర్మించి రైతులకు మరింత సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాబార్డు రుణ పథకం అక్రమార్కుల పాలిట వరంగా మారిందని చెప్పవచ్చును. నాబార్డు ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు గోదాంలను నిర్మించలనే ఉద్దేశ్యంతో రుణాలను మంజూరి చేసింది. ఇలా 2020 వార్షిక ఏడాది నుంచి నేటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అర్హత పొందిన 48 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 82 గోదాములు నిర్మించేందుకు 5 విడుతల్లో గతేడాది చివరి నాటికి రూ.47కోట్లను విడుదల చేసింది. మరో 10శాతం మొత్తాన్ని గోదాములు నిర్మించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం భరించాల్సి ఉంటుంది.

02




## బాదేపల్లిలో విచారణ షురూ..

**నినాదం ఎఫెక్టు**

మహబూబ్ నగర్ జిల్లా సహకారశాఖలో ప్రకంపనలు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్6(నినాదం):**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాబార్డ్ రుణాల ద్వారా నిర్మించిన గోదాముల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని శుక్రవారం నినాదం దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. దీంతో మహబూబ్ నగర్ సహకార శాఖ దిద్దుబాటు చర్యలకు దిగింది. అందులో భాగంగా శుక్రవారం జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కల్పన, జూనియర్ ఇన్స్పెక్టర్ ల రికార్డులపై ఆడిటర్ సాదత్ అలీ విచారణ చేపట్టారు. శుక్రవారం బాదేపల్లి పిఎసిఎస్ కు చేరుకుని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నాగసాల సమీపంలో నిర్మించిన గోదాం వద్దకు చేరుకొని గోదాం నిర్మాణం తీరును పరిశీలించారు. గోదాం నిర్మాణానికి వినియోగించిన నిధులపై వారు క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాం నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన భూమి రికార్డులను, నిర్మాణం చేపట్టిన పలు రికార్డులను చూపించాల్సిందిగా సూచించారు. దీంతో సోమవారం రికార్డులను అందుబాటులో ఉంచుతామని పాలకవర్గం సూచించింది. దీంతో సోమవారం బాదేపల్లి పిఎసిఎస్ కార్యాలయం చేరుకొని మరో మారు చేరుకుని రికార్డ్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది.

## జగన్ లండన్ పర్యటన వాయిదా?

డిప్లమాట్ పాస్‌పోర్ట్ రద్దు

సాధారణ పాస్‌పోర్ట్ కోసం ఎదురుచూపు

ఐదేళ్ల పాస్‌పోర్టు ఇవ్వాలని కోర్టుల పిటిషన్

విచారణ సోమవారానికి వాయిదా

**హైదరాబాద్, నినాదం:**

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మూడో తేదీన కుటుంబసమేతంగా లండన్ వెళ్లాల్సి ఉన్నా..ఆయన ఇంకా వెళ్లలేదు. ఏడో తేదీన వెళ్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి . కానీ ఆ రోజున కూడా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. దీనికి కారణం పాస్ పోర్టు ఇంకా చేతిలోకి రాకపోవడమే. 2లో..






# రూ.3,448 కోట్ల సాయం

వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్, నినాదం:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణ లోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు.

02




## అచ్చిరాని తెలంగాణ అడవులు

ఒకప్పుడు మావోలకు కంచుకోట

- నేడు కలిసిరాని సరిహద్దు ప్రాంతాలు
- పదేళ్లలో 51మంది మావోలు మృతి
- సరిహద్దు అడవుల్లో పోలీసుల జల్లెడ
- ఆలోచనలో మావోయిస్టు అగ్రనేతలు..

### ఎన్‌కౌంటర్లకి మావోయిస్టు అగ్ర నేతలే కారణం

భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు

- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):

12 లో..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 6 (నినాదం):**

ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోట, షెల్టర్ జోన్‌గా ఉన్న తెలంగాణ సరిహద్దు అడవులు ఇప్పుడు నక్సల్స్ కు కలిసిరావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ చత్తీస్ గడ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన తూర్పు అడవులే మావోయిస్టులకు పట్టు కొమ్మలుగా ఉండేవి. ఇక్కడి సరిహద్దు అటవీ ప్రాంతం నుంచే మావోయిస్టులు తమ కార్య కలాపాలు కొనసాగించేవారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ప్రస్తుతం చత్తీస్ గడ్, మహారాష్ట్రలో మావోయిస్టులపై పెరిగిన నిర్బంధంతో తెలంగాణ రాష్ట్రంలోకి అడుగు పెట్టేందుకు చూసిన ప్రతీసారి మావోయిస్టులకు ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. ఈ పదేళ్ల కాలంలో అనేక మార్లు తెలంగాణ రాష్ట్రంలోని సరిహద్దు అటవీ ప్రాంతంలోకి వచ్చిన మావోయిస్టులకు తెలంగాణ పోలీసులు సవాల్‌గా నిలిచారు.

02

# అచ్చిరాని తెలంగాణ అడవులు..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల కాలంలో సరిహద్దుల్లోనే జరిగిన ఎన్కౌంటర్లలో సుమారు 51మంది మావోయిస్టులు మృతి చెందారు. అనేక మంది పోలీసులకు లొంగిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఇటీవలి కాలంలో ఏకంగా మావోయిస్టులు ములుగు, భద్రాచలం, కొత్తగూడెం సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో మకాం వేసేందుకు వచ్చినట్లు సమాచారం. అయితే పక్కా సమాచారంలో పోలీసులు ఏకంగా ఆరుగురు సభ్యులున్న మావోయిస్టు దళాన్ని మట్టుపెట్టారు. అయితే మృతి చెందిన వారిలో అగ్రనేత కూడా ఉండటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లు అయింది.

**సరిహద్దుల్లో పోలీసు బలగాలు**

ములుగు జిల్లా, కొత్తగూడెం సరిహద్దు అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ఈ క్రమంలో గోదావరి సరిహద్దు ప్రాంతాలైన కాలేశ్వరం, ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో పరిధిలో ఉన్న గ్రామాల్లో నిఘా తీవ్రతరం చేశారు. భద్రాచలం, ములుగు సరిహద్దు ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్కౌంటర్ జరుగడంతో మరింత మంది మావోయిస్టులు గాయాలతో ఉంటారనే అనుమానంతో అటవీప్రాంతంలోని అణువణువు జల్లెడ పడుతున్నారు. ప్రత్యేక పోలీసు బలగాలు రంగంలోకి దిగి ప్రధాన రహదారుల్లో వాహనాల తనిఖీలతో పాటు అనుమానిత గ్రామాలపై నిఘా పెంచారు. అటవీ ప్రాంతాలసరిహద్దు గ్రామాల్లో మావోయిస్టులు తలదాచుకుంటారనే అనుమానంతో నిఘాను తీవ్రతరం చేసినట్లు తెలుస్తోంది.

# జగన్ లండన్ పర్యటన వాయిదా ?

అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న ఆయన పాస్ పోర్టును కోర్టులో సబ్ మిట్ చేయాల్సి ఉంటుంది. కోర్టు పర్మిషన్ ఇచ్చినప్పుడు తీసుకుని మళ్లీ సమయం ముగిశాక కోర్టులోనే సబ్ మిటీ చేయాలి. జగన్ 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన డిప్లొమాట్ పాస్ పోర్టుకు అర్హత సాధించారు. తన అసలు పాస్ పోర్టును రద్దు చేసుకుని డిప్లొమాట్ పాస్ పోర్టు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఎప్పుడు రాజీనామా చేశారో అప్పుడు డిప్లొమాట్ పాస్ పోర్టు ఆటోమేటిక్గా రద్దయిపోతుంది. దీంతో విదేశీ పర్యటనకు వెళ్లేందుకు జగన్ తనకు పాత పాస్ పోర్టును ఐదేళ్లకు పునరుద్ధరించాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆయన విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చినప్పటికీ.. ఐదేళ్ల కాలానికి పాస్పోర్టు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. ఏడాది మాత్రమే చెల్లుబాటయ్యే పాస్ పోర్టును ఇవ్వాలని తెలిపింది. అయితే జగన్ ఈ ఒక్క ఏడాది పాస్ పోర్టుతో సంతృప్తి చెందలేదు. తనకు ఐదేళ్ల పాస్ పోర్టు కావాల్సిదేనని ఆయన పై కోర్టులో అప్పీల్ చేసినట్లుగా తెలుస్తోంది. దీనిపై విచారణ పూర్తి కాలేదు. సోమవారానికి వాయిదా పడిరది. సోమవారం కోర్టులో వచ్చే తీర్పును అనుసరించి ఆయన విదేశీ పర్యటన తేదీలను ఖరారు చేసుకునే అవకాశం ఉంది. ఈ నెల ఇరవై ఐదో తేదీ వరకే సీబీఐ కోర్టు లండన్లో పర్యటించడానికి అనుమతి ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో ఉంటున్నారు. వారిలో ఒకరి పుట్టిన రోజు వేడుకల కోసం సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకున్నా... కోర్టు అనుమతి రాకపోవటం, పాస్ పోర్టు రెన్యూవల్ ఆలస్యం కాబోతుండటంతో మాజీ సీఎం జగన్ లండన్ టూర్ వాయిదా పడినట్లయింది. జగన్మోహన్ రెడ్డికి లండన్ వెళ్లడానికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఎందుకని.. వెళ్లి వచ్చిన తర్వాత కావాలంటే పొడిగింపు కోసం పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు కదా అన్న సందేహాన్ని టీడీపీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి లండన్ వెళ్తే మళ్లీ తిరిగి వస్తారా లేదా అన్న అనుమానాలు కూడా టీడీపీ నేతలు వ్యక్తం చేస్తూంటారు. ఈ కారణంగా ఈ పాస్ పోర్టు వ్యవహారం హాట్ టాపిక్గా మారింది. వాస్తవానికి వైఎస్ జగన్ 3న సతీసమేతంగా లండన్ బయల్దేరి వెళ్లాలని అనుకున్నారు. ఇందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఇటీవల అనుమతి కూడా ఇచ్చింది. కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం 25 దాకా అక్కడే ఉండాలని భావించారు.

# పిసిసి చీఫ్గా మహేశ్ కుమార్ గౌడ్

ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్గా అద్భుతంగా పని చేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు. తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్ఎస్యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారు. ఉమ్మడి ఆంధ ప్రదేశ్లో 2013 , 2014లో వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్గా కూడా ఆయన ఉన్నారు.

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

## కుండపోత్ వానతో వాహనదారుల ఇక్కట్లు

హైదరాబాద్ :

ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో తడిసి ముద్దయిన భాగ్యనగరం హైదరాబాద్లో మళ్లీ భారీ వర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల సమయంలో జడివాన కురిసింది. నగరవ్యాప్తంగా వర్షం పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందుల పడ్డారు. నాంపల్లి, లక్డీకపూల్, మాసబ్ ట్యాంక్ ప్రాంతాల్లోనైతే కుండపోత వర్షం పడిరదిది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహదీపట్నం, టోలిచౌకీ, షేక్పేట్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, హఫీజ్పేట్లలో కూడా వర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్లో వాతావరణం కాస్త పొడిగానే కనిపించింది. అయితే ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రానికి పరిస్థితి మొత్తం మారిపోయింది. అనూహ్యంగా భారీ వర్షం పడడంతో మహానగరం హైదరాబాద్లో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదలైంది. ఎక్కడికక్కడ రోడ్లపై వరద పారుతుండడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది. ముఖ్యంగా ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది. శనివారం వినాయక చవితి నేపథ్యంలో ఆ సందడి కూడా నగరంలో కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన పనులకు కూడా వర్షం ఆటంకంగా మారింది.

# శరవేగంగా బుడమేరు గండి పూడ్చివేత

## వర్షం పడుతున్నా కొనసాగుతున్న పనులు

విజయవాడ:

బుడమేరుకు గండి పడిన ప్రాంతంలో కుండపోతగా వర్షం కురుస్తోంది. అయితే వర్షం కురుస్తున్నప్పటికీ గండి పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. గండి పూడ్చుతూనే మరోవైపు నీటిని కట్టడి చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మచిలీపట్నం నుంచి వచ్చిన బోట్లను బుడమేరు గండి పడిన ప్రాంతానికి తరలించారు. తాత్కాలికంగా రేకుల ద్వారా వరద నీటికి అడ్డుకట్ట వేయాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు గండి పడిన ప్రాంతానికి పెద్ద స్థాయిలో మిలిటరీ అధికారులు చేరుకున్నారు. 6వ మద్రాస్ మిలిటరీ బెటాలియన్ నుంచి వచ్చిన 120 మంది అధికారులు, జవాన్లు వచ్చారు. మరికొద్ది సేపట్లోనే మిలిటరీ ఆధ్వర్యంలో గండి పూడ్చివేత కార్యక్రమం మొదలుకానుంది. తాత్కాలికంగా రాడ్డులతో వంతెనల్లాగా నిర్మాణం చేసి దాంట్లో రాళ్లు వేసి పూడుస్తామని మిలిటరీ అధికారులు చెబుతున్నారు.

# రూ. 3,448 కోట్ల సాయం

మొదటిపేజీ తరువాయి

అంతకు ముందు ఆయన ఆంధ్రప్రదేశ్లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్ధతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్రాజ్సింగ్ చౌహాన్ను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.

# తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

### జిట్టా మరణవార్తతో సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి నివాళి అర్పించిన హరీష్ రావు.. జగదీశ్ రెడ్డి, కోమటిరెడ్డి

హైదరాబాద్ :

తెలంగాణలో మలి దశ ఉద్యమంలోనే కాకుండా నాటి టీఆర్ఎస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ శుక్రవారం ఉదయం కన్నుమూశారు 52 ఏళ్ల బాలకృష్ణ... కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్తో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితమే జిట్టా బాలకృష్ణ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు.బ్రెయిన్ ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. భువనగిరిలోని మగ్గంపల్లి రోడ్డులో ఆయనకి ఉన్న ఫామ్హౌస్లో అంత్యక్రియలు జరిగాయి. జిట్టా బాలకృష్ణ 1972లో నాటి నల్గొండ జిల్లా బొమ్మాయిపల్లి గ్రామంలో జన్మించారు. బీబీనగర్లో విద్యాభ్యాసం చేశారు. భువనగిరిలో కాలేజీ విద్యను పూర్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఉన్న జిట్టా బాలకృష్ణ...ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్లో చేరి కేసీఆర్తో కలిసి చాలా పోరాటాలు చేశారు ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతు చెప్పడంలో విజయవంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిట్టా బాలకృష్ణారెడ్డి(తన ప్రాంత ప్రజల కోసం ఎంతో తపనపడ్డారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్నారు. బాలకృష్ణారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తీరని లోటన్నారు. వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయానికి మాజీ మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. హరీశ్ రావు వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఉన్నారు. ఇదిలావుంటే జిట్టా బాలకృష్ణా రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, జిట్టా అభిమానులు అడ్డగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అక్కడి నుంచి బయటపడ్డారు.





# వరద ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు రావాలి

### బుడమేరు గండ్లను పూడ్చడం ప్రధాన లక్ష్యం ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించిన చంద్రబాబు

విజయవాడ:

బుడమేరు గండ్లు పూడ్చడం..సాధారణ పరిస్థితులు తీసుకుని రావడం. అన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలపై శుక్రవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద సీఎం మీడియాతో మాట్లాడారు. వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్నీ పరిశీలించా. ప్రస్తుతంపై నుంచి ప్రవాహం రావడం లేదు. ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది. ముందు బుడమేరు గండ్లు పూడ్చాలి.. అదే మా లక్ష్యం. బుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం కూడా వచ్చారు. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నాం. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాం. 149 అర్బన్, 30 రూరల్ సచివాలయాల నుంచి పనులు చేపట్టాం. 3.12 లక్షల ఆహార పొట్లాలు, 11.5 లక్షల వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు పంపిణీ చేశాం. నీరు నిల్వ ఉన్న చోట తప్ప మిగతా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించాం. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. వరద ప్రాంతాల్లో 72శాతం పారిశుద్ధ్య పనులు పూర్తి చేశాం. 7,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు. 1,300 పీడీఎస్ వాహనాలు తిరుగుతున్నాయి.

# తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

### పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం శాంతించిన గోదావరి..ఉరకలేస్తున్న కృష్ణమ్మ

హైదరాబాద్ :



గత వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ఎగువ నుంచి వరద తగ్గడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 42.2 అడుగుల వద్ద వరద ప్రవహిస్తుండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. శుక్రవారం రాత్రికి మరింతగా వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తాలిపేరుకు ఎగువ నుంచి వరద వస్తుండడంతో అధికారులు 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 74 మీటర్లు కాగా.. ప్రస్తుతం 69.90 మీటర్ల మేర నీరు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.64 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 884.4 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 212.9 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,631 క్యూసెక్కుల నీటిని సాగర్కు విడుదల చేస్తున్నారు.

# ఇంజనీర్ భారీ చేతివాటం

మొదటిపేజీ తరువాయి

ఇలా 5 విడుతల్లో మంజూరైన నాబార్డు నిధుల ద్వారా గోదాముల నిర్మాణాలను స్థానిక పీఏసీఎస్ పాలకవర్గం పనులను చేపట్టింది.కాగా చేపట్టిన పనుల్లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఒక్కొక్కరు పాలకవర్గం సభ్యులే అధికారులకు ఫిర్యాదు చేయడం చర్చనీయంశంగా మారింది. పాలకవర్గం చైర్మెన్ సభ్యులే ఈ నిర్మాణాలు చేపట్టడంతో నిర్మాణాల్లో లోపాలు కనిపించినా అందుకు సదరు అధికారులు నోరు మెదపని పరిస్థితి ఏర్పాడింది. దీంతో అక్రమాలకు సహకరించిన అధికారులకు తాయిలాలు ముట్టచెప్పారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అందులో భాగంగానే డీసీసీబీ పరిధిలో పనిచేసే ఇంజనీరు గోదాం నిర్మాణ పనుల్లో భారీగా చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అందులో భాగంగానే బాదేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం నాబార్డు రుణ ఖాతా నుండి గతేడాది ఫిబ్రవరి నెలల్లో ఏకంగా రూ.1.92లక్షలు తన సొంత ఖాతాకు బదిలీ కావడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

**ఇంజనీర్ ఖాతాకు రూ.1.92లక్షలు బదిలీ ?**

డీసీసీబీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో నిర్మించే గోదాములు, భవనాల పనులకు మణికంఠ సాయినాథ్ కుమార్ ఇంజనీర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ అధికారి పరిధిలోనే గోదాములు, భవనాల రూపకల్పన, అంచనాలు,ఎంబీ రికార్డు నమోదు వంటి పనులను పూర్తి చేస్తుంటారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2020 ఏడాది నుండి నేటి వరకు 48 పీఏసీఎస్ల పరిధిలో నిర్మించిన 82 గోదాముల నిర్మాణాల నాణ్యత ప్రమాణాలను కూడా పరిశీలించడంతోపాటు బిల్లుల నమోదుకు ఈ అధికారి కీలకంగా వ్యవహరిస్తూంటారు. ఇదిలా ఉండగా బాదేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి గోదాముల నిర్మాణానికి కేటాయించిన రుణం నుండి గతేడాది ఫిబ్రవరి 06వ తేదిన 011714 చెక్కు ద్వారా గద్వాలలోని తన సొంత బ్యాంక్ ఖాతాకు రూ.192200లు డీసీసీబీ ఇంజనీరు మణికంఠ సాయినాథ్ కుమార్ ఖాతాకు బదిలీ కావడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకున్నా లేదా డీపీఆర్ ప్రకారం, నాబార్డు నిబంధనల ప్రకారం గోదాముల నిర్మాణాలను చేపట్టకున్నా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకే నగదు బదిలీ చేశారా అనే అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయి. వీటితోపాటు మరో 81 గోదాముల నిర్మాణాల్లో సహితం ఇంజనీర్లు చేతివాటం ప్రదర్శించారా అనే అనుమానాలు లేకపోలేదు. దీంతో సహకార శాఖతో పాటు విజిలెన్స్ అధికారులు వీటిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా డీసీసీబీ ఇంజనీరు మణికంఠ సాయినాథ్ ను నినాదం వివరణ కోరే ప్రయత్నం చేయగ్గా తాను బాదేపల్లిలో నిర్మిస్తున్న గోదాంకు సిమెంట్లను సరఫరా చేసేందుకే రూ.1.92లక్షలు పొందనని వివరణ ఇచ్చే ప్రయత్నాం చేశారు. కాగా గోదాముల నిర్మాణాలకు ఇంజనీరు సిమెంట్ సరఫరా చేయాల్సిన అవసరం ఏముందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**విచారిస్తే కోట్లలో అవినీతి బయటికీ...?**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2020 నుండి నిర్మించిన 82 గోదాముల నిర్మాణాల్లో రూ.57కోట్లకు పైగా ఖర్చు చేసింది. పాలకవర్గం నేతలు విచ్చలవిడిగా డీపీఆర్ తో సంబంధం లేకుండా గోదాములను నిర్మించడంతో నాణ్యత ప్రామాణాలు దెబ్బతినడంతో పాటు డీపీఆర్ కంటే తక్కువ విస్తీర్ణంలో గోదాములను నిర్మించడంతో భారీ నష్టం ఏర్పాడి



THE DISTRICT CO OPERATIVE CENTRAL BANK LTD., MAHABUBNAGAR

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్

RTGS/NEFT APPLICATION FORM

BRANCH :: DCC Bank Ltd., Br. Badepalli | Date: 06-02-2023

Please remit funds as per the details given below and I/ We authorize the Bank to debit the amount along with your bank charges to my/our a/c with the bank. I/We agree to abide by the terms and conditions over leaf.

| | |
|---|---|
| **Remitters Details:** | |
| Applicant's Name (Remitter) | PACS Badepally |
| Remitter's A/c No | 140622050014793 |
| Amount(In Fig) | 192200.00 |
| Amount(In Words) | One lakh ninety two thousand two hundred only |
| Payment Details | Chq No: 011714 Dated: 06-2-2023 |
| PAN No: | |
| **Beneficiary Details:** | |
| Beneficiary's Name | T K Manikanta Sainath Kumar |
| Beneficiary's A/c No | 092001505665 |
| Beneficiary's Branch IFSC Code | ICIC0000920 |
| Beneficiary Bank & Branch Address | ICICI Bank Gadwal |
| Beneficiary's Address with cell no: | |

Verified the details and authorized the transaction:

Transaction Reference No:

Maker/SA

నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.10కోట్లకు పైగా గోదాముల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడినట్లు సహకార శాఖలో చర్చించుకోవడం కోనమెరుపు. వీటిని బయటకు రానీయకుండా పాలకవర్గం నేతలు సదరు అధికారులను ప్రసన్నం చేసుకునేందుకు లక్షల్లో అమ్యామ్యాలు ముట్టచెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం గోదాముల నిర్మాణాల్లో లోపాలను బయటికి తీయడంతోపాటు అక్రమాలకు పాల్పడిన వారి నుండి సొమ్మును రికవరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



DIST. CO-OP. CENTRAL BANK LTD., MAHABUBNAGAR

OR BEARER

₹ 192200=00

## దేశవ్యాప్తంగా ఒకే తరహా

# విద్య ఉండాలి!

**సంపాదకీయం**

మరోరెండు రోజుల్లో అంటే సెప్టెంబర్ 8న ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటాం. అలాగే సెప్టెంబర్ 5న ఘనంగా గురుపూజోత్సవం జరుపుకున్నాం. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించు కున్నాం. ఏటా ఈ రెండు పండగలను ఘనంగా నిర్వహించుకుంటున్నా విద్య విషయంలో మాత్రం ఏకాభిప్రాయసాధనకు రావడం లేదు. అలాగే విద్యారంగాన్ని పటిష్టం చేయాలన్న ఆలోచన గానీ, జాతీయ విద్యావిధానం తీసుకునిరావాలన్న సంకల్పం కానీ కానరావడం లేదు. దేశాన్ని కట్టి ఉంచడానికి, సమాజా న్ని, ప్రజలను ఒకే గొడుకు కిందకు తీసుకుని రావడానికి, ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి కేవలం విద్య మాత్రమే దోహదం చేస్తుంది. అలాగే విద్యారంగానికి నిధులు కేటాయింపులు పెంచి ఏకీకృత విద్యావిధానం తీసుకుని రావాలి. మన దేశంలో అనేక విద్యావిధానాలు అమలవుతున్నారు. ఒక్కో రాష్ట్రం లో పదిరకాల విద్యావిధానాలు ఉన్నాయి. వీటన్నింటినీ సమీక్షించి, దేశవ్యాప్తంగా ఒకే తరహా విద్యా విధానం ఉండేలా చేయాల్సిన అవసరం ఉంది. కులానికో, మతానికో విద్యావిధానం కూడా సరికాదు.ఉపాధ్యాయులను నియమించి వారిని గౌరవించుకోవడమే గాకుండా పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవాలి. నిజానికి అక్షరాస్యతలో దేశం ఇంకా వెనకబడి ఉంది. వెనకబడిన ప్రాంతాలు, గిరిజనప్రాంతాలకు విద్య అందడం లేదు. ఉపాధ్యాయులను ఏటా సత్కరించుకుంటున్నా.. పాఠశాలలను బలోపేతం చేయడంలో కానీ, ఉపాధ్యాయనియామకాల్లో గానీ శ్రద్ధ తీసుకోవడం లేదు. ఉన్న స్కూళ్లను మూసేయడం, క్రమబద్ధీకరించడం చేస్తున్నారు. మారుమూల ప్రాంతా పిల్లలకు సైతం విద్యను నేర్పాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్కూళ్లను క్రమబద్ధీకరణ పేరుతో మూసేయడం పాలకుల దాష్టీకానికి నిదర్శనంగా చూడాలి. ప్రైవేట్ రంగంలో విద్యను ప్రోత్సహించి విద్యావ్యాపారానికి పాలకులే తోడ్పడడం దారుణం. ఒకేదేశం, ఒకే పన్ను, ఒకే చట్టం అంటున్న మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కూడా జాతీయ విద్యావిధానం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా అది కూడా సాకారం కావడం లేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ప్రైవేట్ విద్యారంగం బలపడుతోందే తప్ప ప్రభుత్వ విద్యావిధానం పట్టాలకెక్కడం లేదు. దీనికితోడు స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరతతో పాటు, సమస్యలు తిష్టవేసుకు న్నాయి. వీటిని పరిశీలించి పరిష్కరించాల్సిన పాలకులు విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారు. విద్యారంగంలో మనం ముందుకు పోతున్నామని నాయకులు చెప్పింది నమ్మడానికి లేదు. స్కూళ్లు ప్రారంభమై నాలుగైదు మాసాలైనా ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. నేటికీ అనేక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందడం లేదు. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని ప్రభుత్వం భావిస్తున్నా, మరింత వెనకబడి పోవడం ఖాయం. తెలుగుమీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అని ఎదురు ప్రశ్న వేస్తున్నా రు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అని మరో ప్రశ్న. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? మరో ప్రశ్న. నిజానికి ప్రభుత్వ విద్యా బలోపేతంగా ఉంటే.. అదీ జాతీయ విధానంగా ఉంటే ఇలాంటి ప్రశ్నలు,మీమాంసలు రావు. దేశమంతా ఒకే విద్యావిధానం రావాలి. ఇకపోతే ప్రాంతీయ భాషల్లో బోధన జరగాల్సిందే. అలాగే దేశానికి ప్రపంచానికి అసవరమైన హిందీ, ఇంగ్లీషల్లో రాటుదేలేలా చేయాలి. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. నిజానికి మాతృభాష లోనే పిల్లలు వేగంగా అర్థం చేసుకుని విషయ పరిజ్ఞానం పెంపొందించుకోగలరని పరిశోధనలు రుజువు చేశాయి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలం దరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి,వారిని గతంలోలాగా గౌరవించే సంస్కృతిని బలోపేతం చేయాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదా యాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకో వాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తున్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. ప్రాంతీయ భాషలు ఏదైనా విద్య అన్నది ఒక్కతీరుగానే ఉండాలి. పాఠ్యాంశాలు ఒక్కటిగా ఉండాలి. బోధనా విధానం ఒక్కటిగానే ఉండాలి. అలాగే దేశ చరిత్ర, పరిణామాలు, సమగ్రంగా భవిష్యత్ తరానికి తెలియచేసేలా విద్యావిధానం ఉండాలి. వీటిని గుర్తించి ఏకీకృత విద్యావిధానం కోసం కేంద్ర,రాష్ట్రాలు సమిష్టిగా కృషి చేయాలి. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఒకే తరహా విద్య అందుబాటులో ఉంటే ప్రజల్లో ఏకత సాధించగలం.

# అనేక దేశాల్లోనూ మాతృభాషా బోధన

## పరభాషలను నేర్పించడంలో తప్పు లేదు

## ఇంగ్లీష్, హిందీలను అలవాటు చేయాల్సిందే

హైదరాబాద్:




ప్రపంచంలోనే అనేక దేశాలు, అందులో అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాషలోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాషలోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. ప్రాంతీయ భాషలు కూడా అర్థం కాని అనేక గిరిజన తెగలు మన దేశంలో ఉన్నాయి. ఉదాహరణకు తెలంగాలో ఆదిలాబాద్ తదితర గిరిజన ప్రాంతాల్లో ఉండే గోండులు తమ తెలుగును కూడా అర్థంచేసుకోవడం కష్టం. వారికి ఇక ఇంగ్లీష్ అర్థంకావడం కష్టమే. తెలుగు భాషలో అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఒకవేళ తెలియకపోతే ఎవరిని అడిగినా చెప్పగలరు. అదే తెలియని ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమంలో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమమైనా ఫర్వాలేదు. అయినా వారిలో కూడా విషయపరిజ్ఞానం అంతగా ఉండదనే గుర్తించాలి. భారతీయుడి ఆలోచన బ్రిటీష్ వాడిదిగా ఉండాలనే లక్ష్యంతో మెకాలే విద్యా విధానం ప్రవేశ పెట్టారు. మనగురుకుల విద్యను దెబ్బతీయాలన్న సంకల్పంతో ఆ పనిచేశాడు. దీంతో మనం నష్టపోయి..వాడు లాభపడ్డాడు. తన ఆలోచనలతో ప్రభావితం చేసి భారతీయులను శాశ్వతంగా బానిస మనస్తత్వంతో బతికేలా కుట్ర చేశారు. ప్రజలంతా ఒక్కటై తనపై తిరగబడకుండా 3 లేక 4 భాషల ప్రజలను ఒక ప్రావిన్స్‌లో ఇరికించారు. ఈ కుట్రను భగం చేసి అందరినీ ఒక్కటి చేసేందుకే మాతృభాషా ఉద్యమాలకు జాతీయోద్యమం పిలుపునిచ్చింది. అందువల్ల ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదం కావాలి.అది దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ఇకపోతే ప్రతి పాఠశాలలో సమగ్ర గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలి.

## నిధులు వెచ్చించి స్కూళ్లను బలోపేతంచేయాలి

## టీచర్ల రిక్రూట్‌మెంట్‌తో పరిపుష్టం చేయాలి

### కార్పోరేట్‌కు దీటుగా

# విద్యారంగం వృద్ధి చెందాలి

అమరావతి,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ విద్యా రంగాన్ని కార్పొరేట్‌కు దీటుగా మార్చాల్సి ఉంది. పాఠశాలల ముఖచిత్రాన్ని మార్చి వేస్తామని ప్రకటించింది. సూచనల కోసం ఒక నిపుణుల కమిటీని ఉన్నత, పాఠశాల విద్యా వ్యవస్థల్ని పర్యవేక్షించేందుకు, ప్రైవేటు సంస్థల నియంత్రణకు పూనుకోవాలి. నిజానికి మన పాఠశాలలు కనీస వసతుల్లేవు. మన ప్రమాణాలు నానాటికి తీసికట్టుగా మారుతున్నాయి. గ్రామీణులు, పేదలు, కింది వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నారు. మధ్యతరగతికి సైతం చదువు భారంగా మారింది. ఊహించలేనంత అసమానతలు ఒకటో తరగతి నుంచే ఎదురవుతున్నాయి. ప్రస్తుతం చేపడుతున్న పథకాలు, సంస్కరణలు ఈ సమస్యల నుంచి మన పాఠశాల విద్యారంగాన్ని గట్టెక్కించగలిగితే అంతకు మించి ఆశయం మరోటి ఉండదు. పిల్లల చదువులు భారమైనందు వల్ల మన అక్షరాస్యత తక్కువగా వుంది. ప్రైవేటు చదువు మరీ భారంగా వుంది. సమస్యకు మూల కారణం ఊళ్లో బడి దివాళా తీయడం. కనీస వసతులు, చదువులు లేక ప్రజల్నించి దూరంగావడం. నిరుపేదలు కూడా ప్రైవేటును ఆశ్రయించడం. మన పాఠశాలల్ని చూడముచ్చటగా మార్చి వుంటే అద్భుతాలు జరిగేవి. రెండు మూడేళ్లలో వీటి రూపురేఖలే మారి పొయ్యేవి. మంచి చదువు పేద పిల్లలకూ దక్కేది. ఆ ఊరి పిల్లలు ఆ ఊరి బడి లోనే చదివే స్థితి వుంటే మన విద్యారంగం ఎలా వుంటుందో ఒకసారి ఊహించుకొంటే ఇది తెలిసొస్తుంది. ప్రభుత్వ బడిని మార్చకుండా తల్లి దండ్రులకు నగదు ఇవ్వడం వల్ల మార్పు రాదని తేలిపోయింది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామని 'నాడు-నేడు' పథకం తెచ్చినా మార్పు కానరాలేదు.. నిపుణుల కమిటీలన్నీ ప్రాథమిక విద్య వరకైనా మాతృభాషా మీడియం వుండి తీరాలంటున్నాయి. నూతన విద్యా విధానం కూడా ఇదే చెబుతోంది. ప్రభుత్వం నియమించిన కమిటీ కూడా ఇదే పేర్కొంది. కేంబ్రిడ్జి, అజీం ప్రేంజీ ఫౌండేషన్లు చేసిన పరిశీలనల్లో ఇంగ్లీషు మాధ్యమం తీవ్ర నష్టం తెచ్చిందని తేలింది. ఆంగ్ల మాధ్యమాన్ని మొండిగా ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు. మొదట మాతృభాషలో ప్రారంభించి ఒకానొక దశలో ఆంగ్లంలోకి మళ్లించాలని మాత్రమే చెబుతున్నారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో జరుగుతున్నదీ ఇదే! ఇంగ్లీషు మీడియం పెడితే మంచి చదువు చెప్పేసినట్లు అవుతుందనుకొంటుంది ప్రభుత్వం. ప్రస్తుత టీచర్లు దీనికెంత అర్హులన్న ప్రశ్న కూడా వుంది.

పిల్లల చదువుల్ని మూల్యాంకనం చేసి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, మారుతున్న అవసరాలకు తగ్గ పాఠ్యాంశాలు రూపొందించి, శిక్షణలిచ్చి ఎప్పటికప్పుడు సృజనాత్మకంగా బోధనాభ్యసనాలు సాగేలా చూసే బాధ్యత ఎస్.సి.ఆర్.టి వారిది. జిల్లా విద్యా శిక్షణా సంస్థలది. ఉమ్మడి సర్వీసు నిబంధనల సాకుతో అన్ని పోస్టులు ఖాళీగా వున్నాయి. ఒక స్పష్టమైన దృక్పథం వుంటే మొదట దీనిపైన దృష్టి సారించాల్సి వుంటుంది. అన్ని స్థాయిల్లో బలమైన వ్యవస్థల్ని నిర్మించాల్సి వుంటుంది. వ్యవస్థలోని మరో బలహీనత ప్రజల్ని ఏ మాత్రం భాగస్వాముల్ని చెయ్యలేకపోవడం. బడిని ఒంటరిగా మార్చడం. పంచాయతీలకు, స్థానిక దాతలకు స్థానం లేకుండా పోవడం. నాడు-నేడు నిధుల్ని పాఠశాల విద్యా కమిటీలే వ్యయం చేసేలా ఉత్తర్వులిచ్చారు. ఉన్నత పాఠశాలల్ని గుర్తించి, అన్ని హంగులు కల్పించాలి. బలమైన అకడమిక్ వ్యవస్థను రూపొందించాలి. అధ్యాపకుల్ని నియమించి ప్రయోగాత్మకంగా కొన్ని చోట్ల ప్రారంభించి దీనికి పూనుకోవాలి. ప్రస్తుత జూనియర్ కళాశాలల్ని, అందులోని రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకుల్ని ఎలా సర్దుబాటు చెయ్యాలో కూడా చర్చించాలి. మన ప్రాథమిక పాఠశాలలు కనీస వసతుల్లేని, ఒకటి రెండు గదుల్లో నడుస్తున్నాయి. వాటిలోకి పసి బిడ్డల్ని తేవడం వారికి రక్షణ కల్పించడం అంత సులవైనపనిగాదు.

# భారతీయులను ఏకం చేసిన వినాయక చవితి

## బాగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఏటా ఉత్సవాలు

హైదరాబాద్, నినాదం:



స్వాతంత్రోద్యమంలో ప్రజలను ఏకతాటి పైకి తీసుకుని వచ్చేందుకు వినాయక నవ రాత్రలను బాగా ఉపయోగించు కున్నారు. ప్రజలను భక్తిభావంతో ఏకం చేసి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా నడిపించారు. ఇందులో భాగంగా ఇంటికే పరిమితమైన గణపతి పూజను నవరాత్రులుగా మలిచిన ఘనత లోకమాన్య బాలగంగాధర తిలక్ సొంతం. బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరించేందుకు, దైవభక్తికి దేశభక్తిని జోడిరచిన అపురూప సందర్భం గణపతి నవరాత్రులు. వలస పాలనలో వివక్షకు లోనవుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదా యాలను పునరుద్ధరించేందుకు తొమ్మిది రోజుల వేడుక ఒక ప్రత్యేక సందర్భం.

జాతీయోద్యమంలో భాగంగా మహారాష్ట్ర పుణెలో 1893లో లోకమాన్య తిలక్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి భాగ్యనగరానికీ వ్యాప్తి చెందింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు గణపతి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దేశభక్తి, స్వాతంత్య కాంక్షను సామాన్యుల్లో రగిలించేందుకు, గమ్యం తెలియని బాటసారి లా అయోమయంలో ఉన్న యువతను ఒక సామాజిక లక్ష్యం దిశగా నడిపించేందుకు, 127 ఏళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణె కేంద్రంగా సర్వ జనైక్య గణేశ్ ఉత్సవాలకు లోకమాన్య బాలగంగాధర తిలక్ పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రులను సామాజిక వేదికలుగా మలిచారు. ఆ జాతియోద్యమ స్ఫూర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన తిలక్ పిలుపుతో కొందరు భాగ్యనగరవాసులు ముందుకొచ్చారు. నగరంలో స్థిరపడిన కొందరు మహారాష్ట్రీయులు సామూహిక వినాయక పూజకు నాంది పలికారు.

దాదాపు 125 ఏళ్ల క్రితం అలా హైదరాబాద్‌లోని గణపతి ఉత్సవాల శోభ ప్రారంభమయ్యింది. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభమయ్యాయి. కొందరు మరాఠాలు 1895లో గణేశ్ ఉత్సవాలను సామూహికంగా నిర్వహించడం ప్రారంభించారని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. 1895, మార్చి 27న శాలిబండలో ఉగాది పర్వదినం రోజున భారత గుణవర్ధక్ సంస్థను స్థాపించారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న మహారాష్ట్రీయులైన బాలచంద్ర దీక్షిత్, వక్రతుండ దీక్షిత్, నారాయణరావు పిల్‌ఖానె, లక్ష్మణరావు సదావర్తె, దాదాచారి కాలె తదితర మిత్ర బృందం సారధ్యంలో మరికొందరి స్థానిక కాయస్తులు, వ్యాపారవేత్తల సహకారంతో ఆ మరాఠా సంస్థను నెలకొల్పారు. అప్పటి నుంచి కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. ఆ సంస్థ పాలకవర్గ సభ్యులు నేటికీ గణేశ్ నవరాత్రి వేడుకలను కొనసాగిస్తున్నారు. అప్పట్లో చెరువుల్లోని నల్లమట్టినే వినాయక ప్రతిమల తయారీకి వాడేవారు. చవితి నాడు మట్టిగణపయ్యను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జానపద నృత్యాలు, గీతాలాపన, భక్తి కీర్తనలు, భజన, పారాయణం, పద్య, ఇతిహాస నాటకాలు, సంగీత కచేరీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వచ్చేవారు. ఆ పూజా కార్యక్రమాలు, కళా ప్రదర్శనలే దేశ సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది. అలాంటి పరిస్థితులలోనూ నిజాం ప్రభుత్వం సమ్మతించేలా గణపతి నవరాత్రులు నగరంలో జరగడం విశేషం. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి.

తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు కుటుంబంతో సహా వెళ్లేవాళ్లం. రెండు కళ్లు చాలవు అన్నంతగా సంబరాలు జరిగేవి. పదో రోజు తెల్లవారు జామున పిల్లలు, పెద్దలు అంతా కలిసి మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి మూసీలో నిమజ్జనం చేసేవాళ్లు. అలా మొదలైన ప్రస్థానం ఇప్పుడు ఊరూవాడా విస్తరించింది. ఛత్రపతి శివాజీ పరిపాలనా సమయంలోనే మరాఠా రాజ్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని కొందరు చరిత్రకారులు అంటారు. వినాయకుడిని పీష్వాలు తమ కులదేవుడిగా ఆరాధిస్తారు. కనుక 17వ శతాబ్దంలో శివాజీ చేతుల మీదుగా గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయని కొందరి అభిప్రాయం. ఆయన స్ఫూర్తి కొనసాగింపుగా లోకమాన్య తిలక్ శివాజీ ఉత్సవాలు, గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారని చారిత్రక అధ్యయనకారులు చెబుతారు. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో ఉన్నాయి. అలా నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ తరవాతే లడ్డూ వేలాలు మొదలయ్యాయి. బాలాపూర్, ఖైరతాబాద్ ప్రసిదిద్ధికెక్కాయి.

# ప్రకృతితో మమేకం వినాయక పూజ

## మట్టి వినాయక పూజల వెనక ఆంతర్యం ఇదే

వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు.. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి.ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి.

## మట్టి గణపతులనే పూజిద్దాం





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
మట్టి గణపతులనే పూజిద్దాం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జలకన్య కాలనీ నందు ఆల్విన్ కాలనీ ఫేస్-2 కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో జలకన్య నందు ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ నాయకులు, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుతో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాలనే గొప్ప సంకల్పంతో ప్లాస్టిక్ నివారణ చర్యలో భాగంగా మకజొన్నతో తయారు చేసిన స్టార్చ్ బ్యాగులను వాడాలన్నారు. గణేశ్ నవరాత్రి వేడుకల్లో ప్రజలు మట్టి విగ్రహాలను నెలకొల్పి చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.వినాయకుడు నగర ప్రజల సకల విఘ్నాలను తొలగించి ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలను ప్రసాదించాలని అర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్ రావు,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్ పట్వారీ శశిధర్,నవీన్ రెడ్డి, రెహ్మాన్, రవి, వాసు, సంగమేష్,మౌలానా, స్వరూప్,రూబెన్,శివ,లింగం, రమేష్,ప్రభాకర్, లింగం, షాహిద్,బాజిబాబు,శ్రీనివాస్ గౌడ్,హరనాథ్ గౌడ్,ప్రసాద్,శ్రీనివాస్, రమేష్,వెంకట్ రమణ,మహిళలు సత్తుర్ శిరీష,దుర్గ,లహరి డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 6 ( నినాదం న్యూస్)**
అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్‌రెడ్డి తోనే సాధ్యమని, బడంగ్ పేట్ మున్సిపల్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో పిఎల్ ఆర్ కాలనీ స్వాగత ద్వారాన్ని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్వాగత ద్వారాన్ని ప్రారంభించారు. స్థానిక నాయకులు పెద్దలు ఆమెకు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక గణేష్ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. వినాయక చవితి సందర్భముగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మేయర్ గణేష్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం స్థానిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, కళ్లెం ఎల్లారెడ్డి, పన్నాల కృష్ణ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, కాలనీ వాసులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది : ఎంఈఓ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని కూకట్పల్లి మండల విద్యాధికారి హరీష్ చంద్ర అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. కేవలం పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా సమాజాభివృద్ధిలో కూడా పాలుపంచుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. కూకట్ పల్లి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బి.రాజి రెడ్డి, టి.రవి కుమారి, జగదీశ్వర్, ఏ. సుజాత, ఫర్జానా బేగం, ఎండి సాబేర్ అలీ, పవిత్ర, ఏ. నీరజ, డి.జ్యోతి, పి. కవిత ఎంపికైనారు. సన్మాన కార్యక్రమంలో ఏఎంఓ రవీందర్ రాజు, ఎం ఎన్ ఓ కిషన్, పి ఆర్ టి యూ టి ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విఠల్, యు టి ఎఫ్ మండల అధ్యక్షులు అధ్యక్షుడు మస్తాన్ వలి, ఎస్‌టియు అధ్యక్షుడు రవీందర్, సన్మాన గ్రహీతలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కష్టపడితేనే లక్ష్యం చేరువ

- ఘనంగా సిద్దార్థ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**
విద్యార్థులు తమ లక్ష్యసాధనలో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యం సులభం అవుతుందని సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కిష్టారెడ్డి, కూర జయదేవ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిద్దార్థ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేరెంట్ గెస్ట్‌గా అలీముద్దీన్, కళాశాల పూర్వ విద్యార్థి అతిథిగా డాక్టర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్బంగా సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ భారతదేశాన్ని జగద్గురువుగా నిలపాలంటే అందరూ కూడా దేశభక్తి సామాజిక సేవా భావన కలిగి ఉండాలని అన్నారు. ఈనాడు అమెరికాలో అగ్రస్థానంలో అన్ని రంగాలలో భారతీయులు సేవలందిస్తున్నారని, సంకల్ప బలం ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని దానికి మన ముందు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని, విద్యార్థులు తల్లిదండ్రుల గౌరవాన్ని నిలుపుతూ, వారి ఆశలు, ఆశయాలు నెరవేర్చలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతి పథకం ప్రజలకు చేరాలి

- రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు అర్హులకే అందాలి
- మెదక్ ప్రభుత్వ వైద్య కలశాల కోసం కృషి చేస్తా
- మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు




**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6( నినాదం న్యూస్ )**
ప్రజల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్దిదారులకు అందేలా అధికారులు చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధిపై కో- ఆర్డినేషన్, మానిటరింగ్ సమావేశం (దిశ) సమావేశానికిఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు సంబంధిత విద్య, వైద్యం వ్యవసాయం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సివిల్ సప్లై, హౌసింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంబంధిత శాఖల సమగ్ర సమాచారాన్ని ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యం.జి.యన్.ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణలు చేయాలన్నారు. జిల్లాలోఇప్పటి వరకు కేటాయించిన రెండు పడక గదులు అర్హులకు అందాయా సమీక్షించి అర్హులకు పట్టాలనుఅందించే పనులు చేపట్టాలన్నారు. రాజీవ్ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రోగులకు అందించడంలో ప్రైవేటు ఆసుపత్రులు ఇబ్బందులకు గురి చేయకుండాచూడాలని, టి డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని, ఆసుపత్రులలో అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోడెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.



సదరం క్యాంప్ నిర్వహించాలని, సమాచారం పక్కగా ప్రజలకందించాలన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నివేదిక అందించి కేంద్ర హెల్త్ సెక్రెటరిని సంప్రదించి శక్తి వంచన మేరకు కృషి చేస్తానని, అలాగే పలు అంశాలపై మెదక్ రఘునందన్ రావు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశా కమిటీలో పార్లమెంట్ సభ్యులు చర్చించిన అంశాలను సంబంధిత శాఖల ద్వారా సమావేశాలు నిర్వహించుకుని తగు ఆదేశాలు జారీ చేస్తూ నిర్దేశిత గడువు తేదీలోగా నివేదికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు విషయంలో ప్రభుత్వ అర్హతలను మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ధరణి భూ సమస్యలు అదనపు కలెక్టర్ రెవిన్యూ ద్వారా పరిక పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిడ్ల జ్యోతి కృష్ణ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ,అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఉత్తీర్ణత కష్టమేమి కాదు

### భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
మీరంతా కష్టపడి చదివితే ఇలాంటి ఉత్తీర్ణతను సాధించడం కష్టమేమి కాదని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శంషాబాద్ మండలంలోని భవిత కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను జిల్లా కలెక్టర్ శశాంక శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిస్థితులను, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థినిలతో మాట్లాడుతూ వారికి అందుతున్న సదుపాయాల గురించి, కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు, సబ్జెక్టులు మీకు అర్థమవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరంతా ఒలంపిక్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ విద్యార్థినిలను అడిగారు. ఈ పాఠశాలలో చదివిన స్వాతి, రక్షితలు పదవ తరగతిలో సాధించిన 9.8% గ్రేడ్ పాయింట్లను ఎంత మంది అధిగమిస్తారు, మీరంత 9.8% గ్రేడ్ పాయింట్లను అధిగమించాలని అన్నారు. మీరంతా కష్టపడి చదివితే ఇలాంటి ఉత్తీర్ణతను సాధించడం కష్టమేమి కాదని, మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదని, అందుకే బాగా చదివి పదవ తరగతిలో అధిక ఉత్తీర్ణత శాతంను సాధించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌గా వీలైనన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలన్న ఆదేశాల మేరకు ఈ రోజు శంషాబాద్ లోని భవిత సెంటర్, మండల పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగిందని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం వైపు నుండి అందుతున్న సేవలపైన మరింత నిబద్ధత గా ఉద్యోగులు పని చేయాలని, ఇక్కడ కావలసిన మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలలో తీసుకురావలసిన మార్పులను పరిశీలించడం జరిగిందన్నారు. భవిత సెంటర్‌ను జీఎంఆర్, ఇతర భీమా సంస్థల సహాయంతో కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ సెంటర్‌లో 20 మంది పిల్లలు సేవలు పొందుతున్నారని తెలిపారు. ఈ సెంటర్‌ను మరింత అభివృద్ది చేసుకో వడానికి అవకాశం ఉందని, ఇందుకు సంబంధి ంచిన వివరాలు, అంశాలపై చర్చిం చడం జరిగిందన్నారు. ఇక్కడ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలు ఉన్నాయని, తీసుకురావలసిన మార్పుల గురించి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో, విద్యార్థులతో చర్చించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకురావలసిన మార్పులకు సంబంధించి, జరగాల్సిన మంచి గురించి అందరం క్షేత్ర స్థాయిలో తిరుగుతూ దాని కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సహకరిస్తున్న మీ అందరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావ్, శంషాబాద్ తహశీల్దార్ రవీందర్ దత్, ఎమ్.ఈ.ఓ, హెడ్ మాస్టర్స్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కొరకు రోజుకు 18 గంటలు పనిచేస్తే, ఇక్కడి అధికారులు మాత్రం నిద్రపోతున్నారనీ అధికారులు సిబ్బంది తీరుపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు ఇప్పటికీ బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని వాపోయారు. మున్సిపల్ కార్యాలయమే చెత్త కుప్పగా మారింది. తమ ఇల్లు చక్కదిద్దుకోనోళ్ళు ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారనీ ప్రశ్నించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదనీ, అధికారుల అలసత్వాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ కార్యాలయాల్లో ప్రజలు తమ అవసరాల దృష్ట్యా వెళ్ళినపుడు కార్యాలయాల్లో అధికారులు ఎవరు అందుబాటులో ఉండకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని బాధిత ప్రజలు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తెచ్చారు. ప్రజా సమస్యలను సమగ్రంగా తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం జంట సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించగా ఉదయం 11 గంటలు దాటిన సిబ్బంది విధుల్లో చేరకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయంలో వెంటనే కూకట్ పల్లి జోనల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా శ్రీశైలం గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ జంట సర్కిల్ కార్యాలయాల్లో అధికారులు ఎవరూ ఉండడం లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు నా దృష్టికి తీసుకొచ్చారు.ప్రజావాణిలో బాధితులు అందజేసిన దరఖాస్తులను పరిశీలించకుండా గోదాములో పనికిరాకుండా కట్టలు కట్టి కుప్పలుగా వేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని తెలిపారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే



**చేవెళ్ల సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల గ్రామాల ప్రజల లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి చెక్కుల పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి ద్వారా చేవెళ్ల నియోజకవర్గం లోని 176 మంది లబ్ధిదారులకు, 76 లక్షల 13వే ల 500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యమందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పండు యాదవ్, నరేందర్ గౌడ్, రాం చంద్రయ్య గౌడ్, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన పట్లోళ్ల రఘువీర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌కు వికారాబాద్‌కు చెందిన, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ అధిష్టానం బడుగు వర్గాలకు ఈ ఎంపికతో పెద్దపీట వేసిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్ఎస్‌యు లోగో ఆవిష్కరణ

**కొడంగల్ సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**
ఆర్ ఎస్ యు (రెవల్యూషనరీ విద్యార్థి సంఘం)లోగో ను యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు రాజు చేతుల మీద శుక్రవారం కొడంగల్ పట్టణం లో ఆవిష్కరించినట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు తెలిపారు.త్వరలో ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహించనున్నామని, ఈసందర్భంగా లోగో ఆవిష్కరణ చేసినట్లు భీమరాజు తెలిపారు. నాయకులు ఫయాజ్, నరేష్, భీమేష్, ఆంజనేయులు, మహేష్ పాల్గొన్నారు.




## COSYN LIMITED

CIN: L72200TG1994PLC017415
రిజిస్టర్డ్ ఆఫీస్: 3వ అంతస్తు, టిపి హౌస్, డోర్ నం. 1-98/9/జె/15, ప్లాట్ నం. 15(పి), జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500081, టెలి: +91 733 0666 517-20
ఇ-మెయిల్: comsec@cosyn.in. వెబ్‌సైట్: www.cosyn.in

**30వ వార్షిక సాధారణ సమావేశపు మరియు పుస్తక ముగింపు నోటీసు**

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42తో చదవబడుతూ కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 91ను పరిశీలిస్తూ కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు మరియు సభ్యుల రిజిస్టర్ 24 సెప్టెంబర్, 2024 మంగళవారం నుండి 30 సెప్టెంబర్, 2024 సోమవారం (రెండు రోజులు కలుపుకొని) వార్షిక సాధారణ సమావేశం ప్రయోజనార్థం మూసివేయబడును.
తదుపరి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా కంపెనీ యొక్క 30వ వార్షిక సాధారణ సమావేశమును 30 సెప్టెంబర్, 2024 సోమవారం రోజున ఉ. 10.00 గం॥లకు ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్, హాల్ నెం. 3, రోడ్ నెం. 6, ఫిల్మ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500096, ఇండియా వద్ద నిర్వహించి వ్యాపారా లావాదేవీలు పూర్తి చేయుసట్లు కంపెనీ యొక్క సభ్యులకు నోటీసు పంపడమైనది. అట్టి AGM నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.cosyn.in. వద్ద కూడా లభించును.
కంపెనీల చట్టము, 2013 మరియు రూల్స్‌లోని సెక్షన్ 108 మరియు SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44ను అనుసరిస్తూ తేది: 20 సెప్టెంబర్, 2024 శుక్రవారము నాటికి భౌతికముగా లేదా డీమెటీరియలైజ్డ్ రూపములో షేర్లు కలిగిన కంపెనీ యొక్క సభ్యులందరూ 30వ వార్షిక సాధారణ సమావేశపు నోటీసులో తెలిపినట్లు అన్ని తీర్మాణములపై CDSL ద్వారా ఏర్పాటు చేసిన ఇ-ఓటింగ్ సర్వీసెస్ ద్వారా ఎలక్ట్రానిక్ విధానములో వారి ఓటు వేయు సదుపాయమును ఏర్పాటు చేసినారు.
ఇ-ఓటింగ్ సమయము 27 సెప్టెంబర్, 2024 శుక్రవారం (09.00 గం॥లకు) ప్రారంభమై 29 సెప్టెంబర్, 2024 ఆదివారం (17.00 గం॥లకు) ముగియును.
కంపెనీ యొక్క రిజిస్ట్రార్స్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ల వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామాదారుల సభ్యులందరికీ కంపెనీ యొక్క ఆర్థిక స్టేట్‌మెంట్ (వార్షిక రిపోర్టుగా వ్యవహరించబడును)తో పాటు AGM నోటీసు కూడా తేది: 30 ఆగస్టు, 2024 (రికార్డు తేదిగాను) నాటికి పంపడమైనది. తదుపరి 30వ వార్షిక సాధారణ సమావేశపు నోటీసు యొక్క భౌతిక కాపీలను విడుదల చేయరు. కావున ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేయని సభ్యులందరు 2023-24 ఆర్థిక సంవత్సరపు వార్షిక రిపోర్టును పొందలేరు. డిపాజిటరీ పార్టిసిపెంట్ల వద్ద ఇ-మెయిల్ ఐడి నమోదు కాని సభ్యులందరిని, వారి డిపాజిటరీ పార్టిసిపెంట్ల వద్ద ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది మరియు మా RTA అనగా xlfield@gmail.com లేదా comsec@cosyn.inకు వినతిని పంపి వారి విలువైన ఇ-మెయిల్ ఐడిలను దాఖలు చేసుకోవలసిందిగా కోరుతూ మరియు కంపెనీ నుండి ఎలక్ట్రానిక్ విధానములో అన్ని సమాచారములు అనగా వార్షిక రిపోర్టు, నోటీసులు, లెటర్లు మొ॥గు॥ వాటిని అందుకోవలసిందిగా సభ్యులను కోరడమైనది.
30వ AGM నోటీసు మరియు 2023-24 వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.cosyn.in మరియు స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లు అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు CDSL వెబ్‌సైట్ అనగా www.evotingindia.com వద్ద కూడా లభ్యమగునని సభ్యులు గమనించగలరు.

బోర్డు వారి ఆదేశానుసారం
Cosyn Limited తరపున
సం/-
(రావి విష్ణు)
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 07.09.2024
ప్రదేశం: హైదరాబాద్

## సూర్యాంబ స్పినింగ్ మిల్స్ లిమిటెడ్

CIN No. L18100TG2007PLC053831
రిజిస్టర్డ్ ఆఫీస్ :1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్, టిజి-500003, టెలి నెం.: 040-27813360
కార్పొరేట్ ఆఫీస్: ఎ-101, కన్నా అపార్ట్‌మెంట్, 128, ధోని, కటోల్ రోడ్, నాగ్‌పూర్-440 013, మహారాష్ట్ర, టెలి నెం.: 040-27813360, 0712-2591072
ఇ-మెయిల్: samba.ngp@gmail.com, వెబ్‌సైట్: www.suryaamba.com

**17వ వార్షిక సాధారణ సమావేశపు నోటీసు, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు**

**వార్షిక సాధారణ సమావేశము:**
ఈ నోటీసు ద్వారా కంపెనీ యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా, 17వ వార్షిక సాధారణ సమావేశము ('AGM')ను 28 సెప్టెంబర్, 2024న శనివారం మ. 12.00 గం.లకు (IST) వీడియో కాన్ఫిరెన్సింగ్ ('VC') సదుపాయము/ ఇతర ఆడియో విజ్యువల్ సాధనాలు ('OAVM') ద్వారా నిర్వహించి AGM నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తిచేయుదురు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ తేది: 5 మే, 2020, 28 సెప్టెంబర్, 2020, 31 డిసెంబర్, 2020 మరియు 13 జనవరి, 2021, జనరల్ సర్క్యులర్లు తేది: 08 ఏప్రిల్, 2020 మరియు 13 ఏప్రిల్ 2020 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛ్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ('SEBI') సర్క్యులర్ల తేది: 12 మే, 2020 మరియు 15 జనవరి, 2021 లను అనుసరించి 2023-24 వార్షిక రిపోర్ట్‌తోపాటు 17వ AGM నోటీస్‌ను కూడా సభ్యులందరికీ కంపెనీ వద్ద లేదా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లు ("డిపాజిటరీ") వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామాలకు పంపడమైనది. MCA మరియు SEBI సర్క్యులర్లను అనుసరించి AGM నోటీస్‌ల భౌతిక కాపీలను పంపుతున్నారు. ఈ AGMకు సంబంధించి అధికార ప్రతినిధుల నియామకం కొరకు గల సదుపాయము అందుబాటులో లేదు.
AGM నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్ సైట్ అనగా www.suryaamba.com మరియు స్టాక్ ఎక్ఛ్సేంజ్ వెబ్ సైట్ అనగా BSE లిమిటెడ్: www.bseindia.com మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ NSDL యొక్క వెబ్‌సైట్ అనగా www.evoting.nsdl.com వద్ద కూడా లభించును.
**రిమోట్ ఇ-ఓటింగ్:**
ఈ ప్రయోజనార్థం మరియు AGM వద్ద వ్యాపార లావాదేవీలు పూర్తి చేయుటకు సంబంధించి AGM సమయంలో ఓటింగ్ అదేవిధంగా రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును కంపెనీ వారు సభ్యులకు ఏర్పాటు చేసినారు. ఇందుకు సంబంధించి ఎలక్ట్రానిక్ విధానము ద్వారా ఓటింగ్ సదుపాయం కొరకు కంపెనీ వారు NSDL వారిని నియమించినారు. AGM నోటీస్‌లో రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించి వివరణాత్మక నిబంధనలను పొందుపరిచినారు. సభ్యులు క్రింది వాటిని అనుసరించవలసిందిగా కోరడమైనది.
ఎ. క్రింద తెలిపిన సమయములో మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము అందుబాటులో ఉండును.
రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభము: సెప్టెంబర్ 25, 2024, బుధవారం ఉ. 09.00 గం.లకు (IST)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు: సెప్టెంబర్ 27, 2024, శుక్రవారం సా. 05.00 గం.లకు (IST)
పైన తెలిపిన సమయం తర్వాత NSDL ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేయబడును మరియు నిర్ణీత తేది మరియు సమయం తర్వాత ఎలక్ట్రానిక్ విధానములో సభ్యులు ఓటు వేయుటకు అనుమతించరు.
బి. AGMకు పూర్వమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటువేసిన సభ్యులు సమావేశమునకు హాజరు కావచ్చును, కానీ వారు తిరిగి ఓటు వేయుటకు అనుమతించరు. AGM వద్ద ఎలక్ట్రానిక్ విధానములో ఓటు వేయుటకు అర్హతగల సభ్యులను నిశ్చయించుటకు ఆఖరు తేది: 20 సెప్టెంబర్, 2024 శుక్రవారం. కటాఫ్ తేదీ నాటికి సభ్యులు కానీ ఎవరైనా వ్యక్తికి ఈ నోటీసు కేవలం సమాచార ప్రయోజనం కొరకు మాత్రమేగా భావించవలెను.
కంపెనీ యొక్క షేర్లు కలిగిన ఎవరైనా వ్యక్తి మరియు నోటీసు పంపిన తర్వాత కంపెనీ యొక్క సభ్యులుగా మారినవారు మరియు కటాఫ్ తేదీ నాటికి షేర్లు కలిగినవారు evoting@nsdl.co.in వారికి ఒక వినతిని పంపుట ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును. లేదా NSDL ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెం. 1800-222-990కు సంప్రదించవచ్చును.
**ఇ-మెయిల్ చిరునామాల రిజిస్ట్రేషన్ అండ్ బ్యాంక్ ఖాతాల వివరముల అప్‌డేషన్:** ఇప్పటి వరకు వారి ఇ-మెయిల్ చిరునామాలతో నమోదుకాని వారందరినీ క్రింద తెలిపిన విధానమును అనుసరించవలసిందిగా కోరడమైనది, ఎలక్ట్రానిక్ విధానము ద్వారా 2023-24 వార్షిక రిపోర్ట్ మరియు AGM నోటీస్‌ను అందుకున్న ఇ-మెయిల్ చిరునామా దార్లను 20 సెప్టెంబర్, 2024 శుక్రవారం (IST) సా. 05.00 గం.ల లోగా వారి ఇ-మెయిల్ చిరునామాలతో నమోదు కావాల్సిందిగా కోరుతూ రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును మరియు వారి బ్యాంక్ ఖాతాలలో నేరుగా డివిడెండ్‌ను అందుకొనుటకు ఇటీవలి వారి బ్యాంక్ వివరములను పొందుపర్చవలసిందిగా కోరడమైనది.
**భౌతికముగా కలిగినవారు:**
ఇ-మెయిల్ చిరునామాల నమోదు కొరకు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్‌లు అయిన కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ einward.ris@kfintech.com/raghu.veedha@kfintech.com మరియు కంపెనీ యొక్క cssuryaamba@gmail.com కు ఏర్పాటుచేసి ఫోలియో నెం., వాటాదారు పేరును షేర్ సర్టిఫికెట్ యొక్క స్కాన్ కాపీ (ముందు మరియు వెనుక) పాన్ (స్వీయ ధృవీకరణతో స్కాన్ చేసిన పాన్ కాపీ), ఆధార్ (స్వీయ ధృవీకరణతో స్కాన్ చేసిన పాన్ కాపీ)లతో ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకోవచ్చును.
క్రింద తెలిపిన అదనపు వివరములతో బ్యాంక్ ఖాతా వివరములను అప్‌డేటింగ్ చేయవలెను.
ఎ) డివిడెండ్ అందుకొనుటకు కావాల్సిన బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్
బి) బ్యాంక్ ఖాతా రకము
సి) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్‌ను అమలు చేస్తున్న తర్వాత వారి బ్యాంక్‌ల ద్వారా కేటాయించిన బ్యాంక్ ఖాతా నెం.
డి) 9 డిజిట్‌ల MICR కోడ్ నంబర్ మరియు
ఇ) 11 డిజిట్‌ల IFSC కోడ్
ఎఫ్) మొదటి వాటాదారు పేరుతో కాన్సిల్ చేసిన చెక్ కాపీని స్కాన్ చేయవలెను.
**డిమ్యాట్ కలిగినవారు:**
మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ (DP) ను మీ ఇ-మెయిల్ చిరునామాలు మరియు మీ DP ద్వారా ప్రాసెస్ చేసిన ప్రకారం మీ డిమ్యాట్ ఖాతాలో కలిగిన మీ పూర్తి బ్యాంక్ ఖాతా వివరములు.
ఒకవేళ రిమోట్ ఇ-ఓటింగ్/ e-AGM కు సంబంధించి ఏవైనా సూచనలు/ఫిర్యాదులను తరచుగా అడుగు ప్రశ్నలకు రిఫర్ చేయవచ్చును మరియు సభ్యుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ www.evoting.nsdl.com లోని డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించును లేదా టోల్ ఫ్రీ నెం.లు 1800-222-990కు లేదా evoting@nsdl.co.in కు సంప్రదించవచ్చును.
**పుస్తక ముగింపు మరియు డివిడెండ్:**
సభ్యుల రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 21 సెప్టెంబర్, 2024 శనివారం నుండి 28 సెప్టెంబర్, 2024 శనివారం వరకు రెండు రోజులు కలుపుకొని AGM మరియు డివిడెండ్ ప్రయోజనార్థం మూసివేయబడును.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరపున
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 00013314

తేది: 06.09.2024
ప్రదేశం: సికింద్రాబాద్



## మట్టి విగ్రహాలను ప్రోత్సహించండి

- వాణి వివేకానంద విద్యాలయాల్లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ
- కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చుండూరు కోటేశ్వరావు

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కళ్ళు కూడా మట్టితో తయారు చేసినటువంటి వినాయక విగ్రహాలను పూజించాలని వాణి వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు తెలియజేశారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో మట్టి వినాయకులను విద్యార్థులకు అందిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలుష్యం కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో కూడిన విగ్రహాలను వినియోగించకూడదని వాటి వల్ల కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కళ్ళు కూడా మట్టి చే తయారు చేయబడిన గణపతి విగ్రహాలను పూజించి అనంతరం నీటిలో నిమజ్జనం చేయడంతో ఎటువంటి హాని కలగదని ఆయన తెలిపారు. భగవంతుని ఆశీస్సులు విద్యార్థులందరకి కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చుండూరి వాణి ,పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఆదేశాలతో పారిశుద్ధ్య పనులు

- కార్యక్రమంలోవెంకటగిరి గ్రామ అధ్యక్షులు కందుల వెంకట్ నారాయణ



**ఖమ్మం రూరల్ సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో భారీ వర్షాలతో జల మైనటువంటి గ్రామాలలో వీలైనంత త్వరగా పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి గ్రామ శాఖ అధ్యక్షులు కందుల వెంకట నారాయణ తెలిపారు. ముఖ్యంగా మండల పరిధిలోని పెద్ద తండా పంచాయతీలోని జలగంనగర్ గ్రామంలో వరదల అనంతరం ప్రత్యేక బృందంతో కలిసి శుక్రవారం నాడు పారిశుద్ధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గం వీలైనంత త్వరగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది. ముంపు గురైన ప్రతి కుటుంబాన్ని తమ పార్టీ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదుకుంటారని ఎవరు అధైర్య పడద్దని ఆయన హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే బాధ్యత మాపై ఉందని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఎంపీటీసీ సభ్యులు చిన్నబోయిన వెంకటనారాయణ, ఈజిఎస్‌టిఏ నీలిమ, నరేందర్, కన్నబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పాఠశాలలో ఆరోగ్య వైద్య శిబిరం



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్**
మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యురాలు సంఘమిత్ర ఆధ్యరంలో శుక్రవారం లక్ష్మీపురం గ్రామం పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వించారు. ఆరోగ్య క్యాంపులో ప్రజలని ఉద్దేశించి వైద్యురాలు మాట్లాడుతూ... అకాల వర్షాల వలన తాగే నీరు కలుషితమయ్యే ఆస్కారం ఉందని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత పాటించమని నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించి దోమలు పుట్టకుండా కొట్టకుండా నివారించుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్డు పెట్టి ఉన్న ఎడల దోమల సంతతి పెరిగే అవకాశం ఉందన్నారు దోమల సంతతిని పెరగకుండా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే ఫ్రైడే డ్రైడేలు పాటించాలన్నారు. ప్రజలు జ్వరం కానీ ఇతర వ్యాధులు సోకినా వెంటనే మీ గ్రామంలో ఉండే ఆశాలకు కానీ ఏఎన్ఎంలకు కానీ సంప్రదించాలన్నారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వర్షాలు అధికంగా కురవడం వలన గర్భిణీ డెలివరీకి ఇబ్బంది పడే అవకాశం ఉంది కాబట్టి , ముందుగానే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, ఏఎన్ఎం సుగుణావతి , ఆశా వర్కర్ మౌనిక గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## సాంకేతికతతో జన్యుపరమైన సమస్యలకు పరిష్కారం

డాక్టర్ జీవీ ప్రసాద్




**ఖైరతాబాద్: ఫ్టెంబర్ 6 నినాదం న్యూస్:**
పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని పాత్‌కేర్ సంస్థ అధినేత ప్రముఖ డాక్టర్ జీవీ ప్రసాద్ అన్నారు. గతంలో సాంకేతిక పద్ధతులు అందుబాటులో లేక జన్యుపరమైన సమస్యలతో చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునేవారని కానీ ప్రస్తుత టెక్నాలజీతో గర్భస్థ శిశువులో ఉండే జన్యుపరమైన లోపాలను కూడా గుర్తించే అవకాశం లభించిందని అన్నారు. శు క్రవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాత్‌కేర్ సంస్థ నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన పాత్‌కేర్ లైఫ్‌సైన్సెస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యుపరమైన సమస్యలకు అడ్వాన్స్‌డ్ పద్ధతుల ద్వారా గుర్తించడంతో పాటు వారికి అందించబోయే వైద్యం గురించి కౌన్సెలింగ్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గతంలో ఎంతో మంది శిశువులు జన్యుపరమైన సమ్యలతో జన్మించి చనిపోయేవారని కానీ నేడు తల్లిగర్భంలో ఉన్నప్పుడు ఆ సమస్యను గుర్తించి తగిన వైద్యం అందించే విధంగా అవకాశాలు పుష్కలంగా వచ్చాయని అన్నారు. కొన్ని వ్యాదుల్లో వేలల్లో ఒకరికి వస్తే, కొన్ని వ్యాధులు లక్షల్లో ఒకరికి జన్యుపరంగా వస్తాయని అన్నారు. తమ సంస్థ తెలంగాణ వ్యాప్తంగా 56 ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన నగరంలో రెండు ల్యాబ్‌లు సేవలందిస్తున్నాయని తెలిపారు. తల్లీబిడ్డల స్క్రీనింగ్ తర్వాత సీజనల్‌గా వ్యాపించే వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లుక సంబంధించి వైరల్, సంబంధిత పరీక్షలు సైతం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జి. నందినీ ప్రసాద్, అనిల్ సుంకర, డాక్టర్ రక్షిత్, డాక్టర్ పునీత్, డాక్టర్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

### రెండు ఎన్ కౌంటర్లో ఇద్దరు అగ్రనేతుల హతం - ముగింపు దశలో కగారు ఆపరేషన్

**మణుగూరు సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
ఇటీవల తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రంలో జరిగిన భారీ ఎన్ కౌంటర్లులలో ఇద్దరు నేతలు గణేష్ మృతితో పాటు 21 మంది మృతి చెందారు. దీంతో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఆలోచనలు పడింది. ఎన్ కౌంటర్ బాధ్యులు ఎవరు అనే దానిపై కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు తీవ్ర అన్వేషణ ప్రారంభించినట్లు సమాచారం. మావోయిస్టు పార్టీకి పోలీసులు దళాలు కంటే కోవర్ట్ ఇన్ ఫార్మర్ వ్యవస్థ మూలంగా భారీ స్థాయిలో నష్టపోతున్నట్లు కేంద్ర కమిటీ నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కోవర్ట్ ఇన్ఫార్మర్ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే పనిలో అగ్ర నేతలు దృష్టి సారించినట్లు సమాచారం. ఒకప్పుడు బయట సానుభూతిపరులు ఇన్ఫార్మన్స్ సమస్య అధికంగా ఉండేది కానీ ఇప్పుడు ఇంటి దొంగలు పనిగా భావించి పార్టీలో పనిచేసే మహిళా మావోయిస్టు నేత అంబటి రాధ లాంటివాళ్ళు పోలీసు ఉన్నతాధికారులతో సంబంధాలు పెట్టుకుని పార్టీ నిర్మూల కు ప్రయత్నించిన విషయాన్ని పసిగట్టిన మావోయిస్టు పార్టీ చర్ల చెన్నాపూర్ అడుగుల్లో రాదను ఉరివేసి చంపడం జరిగింది. అలాగే చత్తీస్గడ్ దంతేవాడి జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్లో కోవర్ట్ ఇన్ఫర్మేషన్ సమాచారం ఇందులో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల వినోద్ గణేష్ ఇలియాస్ రణదేవ్ రణదేవ్ మృతి చెందడం



మావోయిస్టు పార్టీ భారీ ఎదురుదెబ్బ తగిలింది. 40 సంవత్సరాలుగా క్రింది స్థాయి నుంచి కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగిన మావోయిస్టు మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు గణేష్ నిర్వహించారు. అలాగే తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం వద్ద గురువారం జరిగిన ఎన్ కౌంటర్లో డివిసి కార్యదర్శి లచ్చన్న తో పాటు మరో నలుగురు దళ సభ్యులు మృతి చెందటం పార్టీకి భారీ ఎదురుదెబ్బ కలిగింది. వరుస ఎన్కౌంటర్లతో భీతిలిన మావోయిస్టు పార్టీ నష్ట నివారణ నిర్మూలించేందుకు కొన్ని వ్యూహాలు రచిస్తూ కొత్త తరహాలో ముందుకు వెళుతున్న వరుస ఎన్కౌంటర్‌లో భారీ నష్టం జరిగిపోయింది. డివిసి సభ్యుడిగా ఉన్న లచ్చన్న ఏటబిలో డివిజన్ పనిచేసే ఉత్తర తెలంగాణలో ప్రవేశించి కగార్ ఆపరేషన్‌తో పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. లచ్చన్న మృతితో పార్టీకి బాగా ఎదురు దెబ్బ తగిలింది ఇతనిపై కూడా రెండు రాష్ట్రాల 50 కేసు నమోదు అయ్యాయి. లచ్చన్న బై పది లక్షల రివార్డు కూడా ఉంది కగ్గార్ ఆపరేషన్ ముగింపు దశకు చేరుకుంది. వరుస ఎన్కౌంటర్ పై తీవ్ర సంక్షోభంలో పడిపోయిన మావోయిస్టు పార్టీ గుర్తించిన విషయము పార్టీ క్రమశిక్షణ లేని అవగాహన రాహిత్యం కలిగిన దళ సభ్యులతో పార్టీకి భారీ ఎత్తున నష్టం కలిగినట్లు అగ్ర నేతలు గుర్తించినట్లు సమాచారం. పార్టీలో సానుభూతిపరులు ప్రజలు క్రమశిక్షణ లేని గల సభ్యులు పార్టీకి పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నట్లు అగ్ర నేతలు గుర్తించారు. పార్టీలో నష్ట నివారణను అదుపు చేసేందుకు సరైన ప్రణాళికలు లేకపోవడం అనుభవజ్ఞులు అంతా ఎన్కౌంటర్లలో మృతి చెందడం మరికొందరు లొంగుబాటుని ఎంచుకోవడం లాంటి సంఘటనలకు మావోయిస్టు పార్టీకి ఉనికికే ప్రమాదం ఏర్పడినట్లు సమాచారం. పార్టీలోనే పనిచేస్తూ నమ్మకద్రోహులుగా వ్యవహరిస్తూ పార్టీకి ప్రమాదకరంగకోవర్ట్ ఇన్ ఫార్మర్స్ పై దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే పార్టీలో సమాచార వ్యవస్థ నిర్వీరామము అయిపోయింది .ఆర్థిక పరిస్థితి దీనస్థితికి చేరుకుంది ఆయుధ సంపత్తి లోటు ఏర్పడింది ఇటువంటి సమస్యలతో మావోయిస్టు పార్టీకి ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

# కారేపల్లిని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి, సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
భవిష్యత్తు రోజుల్లో కారేపల్లి మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్లో శుక్రవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ పాలనలో లాభాల కోసం పనిచేసే నాయకులే ఎక్కువుండేవారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల సమస్యలపై నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మండల సమస్యలను తీసుకెళ్లి



భవిష్యత్తులో కారేపల్లి మండలాన్ని అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో లోపాలు లేకుండా చూసే బాధ్యత మండల నాయకత్వం వహించాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంపత్ కుమార్, ఏవో అశోక్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల మహిళా అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు, నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, గూగులోత్ శ్రీను, బానోత్ దేవలా నాయక్, వీర ప్రతాప్, అదెర్ల స్రవంతి, ధరావత్ భద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, యాకుబ్ అలీ, మాలోత్ బావు సింగ్, వినోద్ నాయక్, భీముడు నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుగులోత్ హరునాయక్, నాగులు, రాజు, హనీఫ్, షేర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

- ఐటిడిఏ పిఓ రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**
సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. ప్రెస్‌క్లబ్ అఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో జర్నలిస్ట్స్ డే వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బివి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ పాల్గొని మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల కృషి నిర్విరామంగా జరుగుతుండాలని అన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదులుగా



పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు. అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణారెడ్డి, మొబగాపు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో విలేకరుల సంక్షేమంతోపాటు, వారి హక్కుల సాధనకు పాటుపడటం జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న పాత్రికేయులను సన్మానించారు. జర్నలిస్టులు సమాజ పురోభివృద్ధికి పాటు పడాలని వారు ఈ సందర్భంగా సూచించారు. జర్నలిస్టులు చిత్తశుద్ధితో తమ విధులు నిర్వర్తిస్తే ప్రజా సంక్షేమానికి ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటి కేబుల్ ఎండి కోడూరి సత్యనారాయణ, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులు సోముల గిరి ప్రసాద్, జివి రత్నం, సోమరౌతు శ్రీనివాసరావు, దుద్దుకూరి జ్ఞానేందర్, కుప్పాల నాగరాజు, పోకల శ్రీనివాస్, యర్రంశెట్టి కృష్ణ, నాగేశ్వరరావు, పిల్లి రాజు, సత్యానంద్, చారుగుళ్ల రమేష్, బందు కిరణ్, దిలీప్, సత్యం, రంజిత్ కుమార్, దుర్గా ప్రసాద్ , కిరణ్ పాల్గొన్నారు.

# అమ్మ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**కారేపల్లి, సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ భగత్ సింగ్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ ఆర్థోపెడిక్ సర్జన్ వైద్యులు ఏర్పాటు చేసిన అమ్మ హాస్పిటల్‌ను శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించారు. ఎమ్మెల్యే రాగానే డాక్టర్ భగత్ సింగ్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. హాస్పటల్ ప్రాంగణమంతా ఎమ్మెల్యే తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడితూ.. పీజీ చదివిన వైద్యులు గ్రామీణ ప్రాంతంలో వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. గిరిజన మండలమైన ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని వైద్యులకు సూచించారు.



## అనారోగ్యంతో గిరిజన వృద్ధుడు మృతి

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్**
అనారోగ్యంతో ఓ గిరిజన వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... సింగారం గ్రామానికి చెందిన కొమరం చిన్న రామయ్య (57) అనారోగ్యంతో బాధపడుతూ నిన్న ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ప్రధమ చికిత్స అందించుకొని మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడి నుంచి ఖమ్మం రిఫర్ చేయగా ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యలోని మృతి చెందాడు. మృతదేహాన్ని తీసుకెళ్తుండగా లక్ష్మీపురం మార్గంలో కల్వర్టు బ్రిడ్జి కుంగి పోవడంతో... హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు, వెళ్లే వీలు లేక ప్రభుత్వ పార్థివ దేహాల వాహనం అక్కడికి వచ్చి తిరిగి వెళ్ళగా గ్రామస్తులు ట్రాక్టర్లో మృతదేహాన్ని తీసుకెళ్లారు.



## సీఎం రేవంత్ రెడ్డి గణేష్ నవరాత్రుల ఉత్సవాలకు రావాలని ఆహ్వానం

**మహేశ్వరం, సెప్టెంబర్ 6 ( నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నవరాత్రుల అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ గణేష్ శు భాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో సీఎం కు మర్యాద పూర్వకంగా కలిసి బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవం కమిటీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్



చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శాలువతో ఘనంగా సత్కరిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు రావాలని కోరారు, సీఎం సానుకూలంగా స్పందించారని, ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని బాలాపూర్ గణేష్ నవరాత్రుల ఉత్సవం అత్యంత వైభవంగా రాబోయే తరాలకు గుర్తింపు ఉండే, బాలాపూర్ లడ్డు అంటేనే బాలాపూర్ గుర్తొస్తుంది అన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కళ్లెం నిరంజన్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, పన్నాల రాజేందర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, పెద్దలు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధైర్యపడొద్దు.. అండగా ఉంటా

**: ఎంపీ ఈటెల**



**కారేపల్లి, సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
కొద్ది రోజుల క్రితం జరిగిన వరద ప్రవాహంలో మృతిచెందిన కారేపల్లి మండల పరిధిలోని గంగారం తండా గ్రామానికి చెందిన నునావత్ మోతిలాల్, అశ్విని కుటుంబ సభ్యులను మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆధైర్యపడుద్దు అండగా ఉంటామని మోతిలాల్ భార్య నేజి కుమారుడు అశోక్ ను భరోసా ఇచ్చారు. ఎంపీ ఈటెల రాజేందర్, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, మృతులు నూనావత్ మోతిలాల్, అశ్విని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వై.వి రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ కమిషన్ మెంబర్ తురక నరసింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారు వెంకన్న, కారేపల్లి మండల బిజెపి అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు,సెప్టెంబర్6(నినాదం న్యూస్):**
నియోజకవర్గ వ్యాప్తంగా 104 మంది లబ్ధిదారులకు రూ.64 లక్షలు విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..చికిత్స పొంది ఆసుపత్రిలో ఖర్చు చేసిన పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం,మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డ డానియల్,మడుగు సాంబమూర్తి,మండల రాము,అనసూయ కిరణ్,జాఫర్,సైదులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు



**ఇల్లందు,సెప్టెంబర్6(నినాదం న్యూస్):**
మండల పరిధిలోని బొజ్జాయిగూడెం పంచాయితీలోని యాపలగడ్డ గ్రామానికి చెందిన కోరం స్వామి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం శుక్రవారం పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని ఓదార్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మండల రాము,మాజీ ఎంపీటీసీ పూనమ్ సురేందర్,పాయం కృష్ణ,నాయకులు కిరణ్,నర్శన్న, భార్గవ్,రాంబాబు, శంకర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : జిఎం

**ఇల్లందు,సెప్టెంబర్6(నినాదం న్యూస్):**
క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని ఇల్లందు సింగరేణి ఏరియా జిఎం జాన్ ఆనంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సిఈఆర్ క్లబ్ లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో 2024-25 వార్షిక క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..డిపార్ట్మెంట్ క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శనతో రాణించి రీజినల్ స్థాయిలో,కంపెనీ లెవెల్,కోల్ ఇండియాలో పథకాలు సాధించి సింగరేణి సంస్థకు ఇల్లందు ఏరియాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. ఇల్లందు ఏరియాకు నూతనగా కేటాయించిన బాడీ బిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్ క్రీడా సామాగ్రిని ప్రారంభించారు. టేబుల్ టెన్నిస్,షటిల్,బాడీ బిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఓటు జిఎం బొల్లం వెంకటేశ్వర్లు,డిజియం పర్సనల్ జీవి మోహన్ రావు,అధికారుల సంఘ ప్రతినిధి శ్రీనివాసరావు,బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్,ప్రాతినిత్య సంఘం ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేష్ సింగ్,జనరల్ కెప్టెన్ అన్వర్,అధికారులు,క్రీడాకారులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రవి నాయక్



**మహాముత్తారం, సెప్టెంబర్ 6 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మాదారం మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు భూక్య రవి నాయక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నాడు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అవార్డు తీసుకున్నాడు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## 10న మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

**మహాముత్తారం, సెప్టెంబర్ 6(నినాదం):**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 10న మహాముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం లావుడియా ప్రకాష్ తెలిపారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారి అజ్మీరా దేవా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. పాఠశాలల స్థాయి క్రీడా పోటీల్లో అండర్ 14, అండర్ 17 సంవత్సరాల విద్యార్థులు జనన ధృవీకరణ పత్రాలు, స్టడీ ఆధార్ పత్రాలను సమర్పించి క్రీడల్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో అత్యంత ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు కొంకర జ్యోతి, జితేందర్, భానుప్రకాష్, భారతీలతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బాసటగా నిలబడిన నానవత్ భూపాల్ నాయక్

**- రెండో రోజు కొనసాగిన నిత్యవసర సరుకుల పంపిణీ**
**- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి**



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 06(నినాదం న్యూస్ ):**
డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు ఉంటే చూసి ఊరుకోలేని గొప్ప మానవతావాది సేవ చేయడంలో భూపాల్ నాయక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని భూపాల్ నాయక్ కిసాన్ పరివార్ సంస్థ మండల ఇన్చార్జిలు అన్నారు. మానుకోట జిల్లా మరిపెడ మండలంలోని ఉమ్మడి ఎల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బొట్య తండ గ్రామపంచాయతీలోని జమ్మికుంట తండలో అకాల వర్షాల కారణంగా వరదలతో ఇళ్లలోని అన్ని వస్తువులు వరదలు కొట్టుకుపోయి నిరాశ్రులైన వరద బాధితులకు కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్ నాయక్ ఆదేశాలతో నిత్యవసర సామాగ్రిని మండల ఇన్చార్జిలు వెంకన్న, కారంపూరి వెంకటేశ్వర్లు,విష్ణు నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

## సేవా రత్న అవార్డు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06( నినాదం న్యూస్):**
వైద్యరంగం తో పాటు పలు సామాజిక సేవ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపాల ప్రాథమిక ఆరోగ్య హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ సామాజిక సేవ రత్న అవార్డు ను గురువారం హైదరాబాద్ కళాభారతి ఆడిటోరియంలో ఆలూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు ఈ అవార్డును అందజేశారు. డెంగ్యూ, మలేరియా, పోలియో, టీబి కరోనా, ఎయిడ్స్ ,లాంటి వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించినందుకు గాను అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా రత్న అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తోటి సిబ్బంది, శ్రేయోభిలాషులు ,మిత్రులు, శుభాకాంక్షలు తెలిపారు.

## నరకం చూస్తున్న 40 ఇండ్ల ప్రజలు

- పాలేరు వాగు ఉధృతికి కోతకు గురైన రహదారి
- గొండ్రియల ఏరు అవతల ఇబ్బంది పడుతున్న ప్రజలు
- రాకపోకలకు తీవ్ర అంతరాయం

**కోదాడ(అనంతగిరి), సెప్టెంబర్ 6(నినాదం న్యూస్):**
పాలేరు వాగు ఉధృతికి అనంతగిరి మండలం గొండ్రియల గ్రామం చిగురుటాకుల వణికింది. గంగమ్మ తల్లి విశ్వరూపానికి ప్రజలు అల్లాడిపోయారు. ఏం జరుగుతుందో అర్థమయ్యే లోపే వరద గ్రామాన్ని



చుట్టుముట్టింది. 1989వ సంవత్సరంలో వరద బీభత్సం సృష్టించింది కానీ ఇంత మేర వరద ఇండ్లల్లోకి రాలేదని ప్రజలు వాపోతున్నారు.ఆ భయానక సమయాన్ని గుర్తు తెచ్చుకుంటేనే వెన్నులో పుడుతుంది అంటున్నారు. వరద తీవ్రతకు ఏరు అవతల గార్లపాటి వీరయ్య తోట వద్ద రహదారి కోతకు గురి అయింది. పది మీటర్ల మేర కోతకు గురి కావడంతో ఆ ఇండ్ల ప్రజలు ఏటి ఇవతల వైపుకు రావడానికి వీలు లేకుండా పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటి అవతల సుమారు 40 ఇండ్ల ప్రజలు నివసిస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఏంటని వారు ఆందోళన చెందుతున్నారు. వరద తీవ్రతతో విషసర్పాలు, ఇండ్లలోకి బురద చేరిందని దీంతో వ్యాధులు ఎక్కడా విజృంభిస్తాయని భయం భయంగా గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులైన చేసి రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం చేసిన మాజీ మంత్రి సత్యవతి

- ప్రభుత్వం తండావాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలి
- నిత్యవసర సరుకుల పంపిణీ





**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 06(నినాదం న్యూస్):**
మానుకోట జిల్లా డోర్నకల్ నియోజకవర్గం సీరోల్ మండలంలోని మోదుగడ్డ తండా,దుబ్బ తండా లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆకెరువాగు ఉప్పొంగి భారీ నష్టం చేకూరింది.నేడు మోదుగడ్డ తండా దుబ్బ తండా లో వరద బాధితులను పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ నివసించేది అందరూ మా గిరిజన ప్రజలు వీరికి తినడానికి తిండి లేదు,ఇళ్లలో వస్తువులు కట్టుకునే బట్టలు కూడా కొట్టుకుపోయినయి.సీతరాం నాయక్ తండా తో పాటు ఈ ప్రాంతనికి కూడా తీవ్ర నష్టం జరిగింది.నాకు వచ్చే నెల జీతం 2.5 రెండున్నర లక్షలు కూడా విరాళంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేశాను,తెల్లవారుజామున ఆకెరువాగు వరద వచ్చింది కాబట్టి బ్రతికి బట్ట కట్ట కలిగామని ప్రజలు తెలిపారు.ముఖ్యమంత్రి సీతారాం నాయక్ తండా తోపాటు మోదుగడ్డ తండా,దుబ్బ తండాను కూడా చూసుంటే బాగుండేదని నా అభిప్రాయం త్వరలో ముఖ్యమంత్రి కలిసి వీరి ఆవేదనని తెలియపరిచే విధంగా నా వంతు కృషి చేస్తానని మరియు రేపటి వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున హరీష్ రావు కొన్ని నిత్యవసర సరుకులు పంపిస్తున్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఆరు లక్షలు పెట్టి సొంత ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను, వారు ఇస్తామన్న 10000 పదివేలు కూడా సరిపోవు ఎందుకంటే నష్టం భారీగా ఉంది కాబట్టి 25000 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు.గిరిజన సంక్షేమ శాఖ,సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్ కు మంత్రులు ఉంటే పరిపాలన మీద దృష్టి ఉండేది.వాళ్లు ఎవరు లేకపోవడం చాలా దురదృష్టకరం,గతంలో నేను మంత్రిగా ఉన్నపుడు ములుగు జిల్లాలో వరదలు వస్తే వారికి కావాల్సిన విధంగా అన్ని సమకూర్చి 25000 ఇచ్చాను,దుబ్బగడ్డ తండాలో ఒక ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది.నిరుపేద అయినటువంటి గుగులోత్ ప్రసాద్ రేకుల షెడ్డు వేసుకుంటానంటే నేను వారికి 5000 రూపాయలు తక్షణ సాయంగా ఇస్తున్నాను,వీరి సమస్యల మీద కలెక్టర్,ఎస్పీ కలిసి సమస్యను వివరిస్తానని,కొన్ని స్వచ్ఛంద సంస్థలను కూడా కలిసి రమ్మని కోరుతాను ఈ విపత్తు నుంచి ప్రజలు తేరుకునే వరకు వారికి మేము మరియు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. నష్టపోయిన ప్రతి గ్రామానికి ఒక స్పెషల్ అధికారిని నియమించి వారికి రావాల్సిన నష్టపరిహారం అందే విధంగా 10000 వారికి సరిపోవు కాబట్టి 25000 వరకు సహాయం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను,ఇక్కడ చదువుకునే పిల్లల పుస్తకాలు,సర్టిఫికెట్లు,రేషన్ కార్డు,ఆధార్ కార్డులు పూర్తిగా తడిసిపోయినవి వారికి ఎలాంటి నిబంధనలు పెట్టకుండా వీలైనంత త్వరగా మంజూరు చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్ సీతారాం రెడ్డి,బిక్షంరెడ్డి,మన్యు ప్యాట్నీ,డోర్నకల్ కౌన్సిలర్ శరత్ బాబు,మాజీ సర్పంచ్ పాండు నాయక్,వీరన్న,వెంకటి నాయక్,రాజు నాయక్,బోడా శ్రీను,బొమ్మకంటి వెంకట్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### పర్యావరణానికి హాని కలిగించకుండా

## మట్టి వినాయక విగ్రహాలు ఉపయోగించండి



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 06(నినాదం న్యూస్ ):**
రేపు వినాయక చవితి పర్వదిన సందర్భంగా అందరం పర్యావరణాన్ని హాని కలిగించకుండా మట్టి వినాయక విగ్రహం ఉపయోగించాలని మరిపెడ మండలం జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు బయగాని రాంమోహన్ అన్నారు. ప్రస్తుత రోజులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఉపయోగించడం వల్ల ఎన్నో భయంకరమైన అనర్థాలు ఏర్పడుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాలు, సునామీలు,కరువులు, వరదలు సంభవిస్తున్నాయి.అన్ని విఘ్నాలను తొలగించే వాడు వినాయకుడు అని అంటాము. అందువల్ల ఆ వినాయకుడి మట్టి విగ్రహాలను పూజిద్దాం. ప్రకృతిని కాపాడుకుందాం. మన సంస్కృతిని మన కళాకారులను కాపాడుకుందాం. "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు,మట్టి విగ్రహం ముద్దు" అని, పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రకృతి ప్రసాదించిన బంకమన్ను, సహజరంగులు ఉపయోగించి గణేష్ విగ్రహాలను పూజిద్దాం అని అన్నారు. ఈ సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా ఉన్న బయగాని రామ్మోహన్ విద్యార్థుల చేత మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేయించి,విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు, సమాజానికి ఈ విషయాన్ని అవగాహన కల్పించడమే జన విజ్ఞాన వేదిక ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో జేవివి కార్యదర్శి స్వప్న,జేవివి సమతా కన్వీనర్ రాజకుమారి, ఉపాధ్యాయులు దేవుల,నెహ్రూ, ప్రకాష్,శౌరి,రమేష్ రెడ్డి,ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం,సురేష్, బాబురావు,సుధా,మంజుశ్రీ,పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించండి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ ):**
వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరూ మట్టి గణపతి విగ్రహాలను ఏర్పటు చేసుకోని పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడెందుకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. పురపాలక కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ వద్ద భారత్ సేవా సహకార ఫోరం ట్రస్ట్ మెంబర్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో బసవరాజు శ్రీనివాస్ సహకారంతో మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో భారత సేవా సహకార ఫోరం కరోనా నుండి ఇప్పటివరకు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ కి, స్థానికంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ మెంబర్ బొబ్బిళ్ళ మురళికి చౌటుప్పల్ పుర ప్రాంతం ప్రజల తరఫున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పురపాలక కమీషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ మట్టి గణపతి లను పూజించడం వలన పర్యావరణానికి హితం జరుగుతుందని సమాజానికి మంచి చేయాలని ఒక తపనతో భారత్ సేవా సహకారం ఫోరం ఉచిత మట్టి గణపతుల పంపిణీ అభినందిస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కేవీబి కృష్ణారావు,ప్రిన్సిపల్ డా,ఉజ్జిని మంజుల,బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్ కౌన్సిలర్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ప్రస్తుతం గంగ రాములు మాజీ వార్డ్ మెంబర్, చెరుకు లింగస్వామి గౌడ్, చిలువేరు శ్రీశైలం, మహమ్మద్అమెర్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత జర్నలిస్టులకు అండగా ఉంటాం



**కోదాడ, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్):**
గత మూడు రోజుల నుంచి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి కోదాడ అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కోదాడ పట్టణంతోపాటు వివిధ మండలాలలో వరద తీవ్రతకు అనేక మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో నిత్యం వృత్తిలో భాగంగా జర్నలిజం చేస్తున్నటువంటి, జర్నలిస్టుల ఇళ్లలోకి నీరు చేరి, ఆర్థికంగా నష్టపోయారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ ఆదేశాల మేరకు, కోదాడ పట్టణానికి చెందిన ఇద్దరు జర్నలిస్టులు, అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన, జర్నలిస్టులు ముగ్గురికి 11 వేల రూపాయల చొప్పున చెక్కులను శుక్రవారం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు చేతుల మీదగా అందిజేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు మాట్లాడుతూ... పేదరికం అనుభవిస్తూ నిత్యం వార్తల సేకరణ చేసే, జర్నలిస్టులకు అనుకొని విపత్తులో ఆర్థికంగా నష్టపోవడంతో వారి కుటుంబం ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బంది కర పరిస్థితిలలో ఉందని, అందుకే ఆర్థిక సహాయం అందించినట్లుగా తెలిపారు. జర్నలిస్టులకి ఎవరికి ఆపద వచ్చిన జర్నలిస్టుల అసోసియేషన్ ముందు ఉంటుందని తెలిపారు. గతంలో కూడా అనారోగ్యా రీత్యా ఇబ్బందులు పడ్డ అనేకమంది జర్నలిస్టులకు, వైద్య ఖర్చులకు డబ్బులు అందించినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో, వెన్నెబోయినపూర్ణచంద్రరావు, మరికంటి లక్ష్మణ్, తోటపల్లి నాగరాజు, నూకపంగు గోపాల్, షేక్ నజీర్, చీమ శేఖర్, కాసర్ల సత్యరాజు, మహమూద్, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ

- మట్టి గణపతులనే పూజించాలి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ ):**
చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పూజించండి పర్యావరణ పరిరక్షణను కాపాడడంలో భాగస్వాములు కండి అంటూ చౌటుప్పల మున్సిపాలిటీలోని సుధా పిల్లల, దంత వైద్యశాల డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్ డాక్టర్ నీరజ దేవి గార్ల, ప్రియాంక హాస్పిటల్ డాక్టర్ శ్వేతా ప్రియాంక హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ గార్ల లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ జిల్లా ఆర్ సి ఆమంచి రాజలింగం గార్ల సౌజన్యంతో స్థానిక కొండూరు రోడ్లో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ముందర మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి ఆ వినాయక విగ్రహాలను నిమజ్జనం నీటిలో చేయడం వల్ల నీటిలో ఉన్న జల చరరాశులు ఎటువంటి ప్రమాదం ఉండాలని అదేవిధంగా చెరువులోని నీళ్ళు కలుషితం అవ్వకుండా ఉంటాయని కావున లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో వందల కొద్ది విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషమని అన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్తూ చేయడంవల్ల భూమి మరియు నీరు వాయు పంచభూతాలు కలుషితం అయ్యి మన ప్రాణకోటికి హాని జరుగుతాయని ఈ సందర్భంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం మాకు ఆనందాన్ని ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జెర్సీ నెంబర్ నాంపల్లి రమేష్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా క్లబ్ అధ్యక్షులు రామ్ రెడ్డి కార్యదర్శి జగన్ కోశాధికారి అత్తర్ పాషా మొగుదాల రమేష్ గోశిక కరుణాకర్ ఉప్పు ఆంజనేయులు కాసుల వెంకటేశం కటకం ప్రశాంత్ బొబ్బిళ్ళ మురళి కామిశెట్టి చంద్రశేఖర్ కామిశెట్టి భాస్కర్ దాచేపల్లి శీను వేముల నరసింహ కృష్ణారెడ్డి సిలివేరు మంగయ్య పోలోజు శ్రీనివాస చారి పోలోజు రాజు పాల్గొన్నారు.

## మల్లికార్జున హై స్కూల్‌లో గణేష్ ఉత్సవాలు

**-శివ పార్వతి, వినాయకుని వేషాదారణలో ఆకట్టుకున్న చిన్నారులు**



**చౌటుప్పల్ సెప్టెంబర్ 6(నినాదం న్యూస్):**
మున్సిపాలిటీ కేంద్రం విద్యానగర్ లోని మల్లికార్జున హై స్కూల్లో గణేష్ ఉత్సవాలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చే మట్టి గణపతులను తయారు చేయించి గణేష్ చవితి పండగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులకు శివ పార్వతి, వినాయకుని వేషాధారణలు వేయించి దేవుళ్ళ రూపాలను వివరించారు. పర్యావరణ హితంగా మట్టితో చేసిన గణపతులచే పండుగను చేసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దేవి, మరియు ఉపాధ్యాయులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## శభాష్ కార్ డ్రైవర్ శ్రీను

**-కష్టపడి వచ్చిన డబ్బులు వరద బాధితుల కోసం సహాయం**
**-10 కేజీల బియ్యం, కూరగాయలు 15 మందికి పంపిణీ**



**కోదాడ(రూరల్) నినాదం న్యూస్ :** కోదాడ మండలం బాలాజీ నగర్ చెందిన కారు డ్రైవర్ తన మానవత్వం చాటుకున్నాడు.రోజు కారు నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కానీ వరద ప్రభావానికి గురై నిరాశ్రయులైన కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన ప్రజలను చూసి చలించాడు. తాను ఒక పూట పస్తు ఉండేనా సరే వారికి సహాయం చేయాలనుకున్నాడు... అనుకున్నదే తడవుగా 15 మందికి 10 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా డ్రైవర్ శ్రీను మాట్లాడుతూ... ఇది అనుకోని విపత్తు తోటి వారికి సహాయం అందించడం మన ధర్మం అంటూ పేర్కొన్నారు. మిగిలిన గ్రామాలలో కొంతమంది ప్రజలకు సహాయం చేయాలని ఉన్న నా ఆర్థిక స్తోమత నన్ను ఆపివేసిందని ఆయన ఆవేదన చెందారు.దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని వరద బాధిత గ్రామాలకు అండగా నిలబడాలని కోరారు. కారు డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తూ తోటి వారికి సహాయం చేసే గొప్ప మనసు కలిగిన శ్రీనును అందరూ శభాష్ శ్రీను అంటున్నారు.

## లబ్దిదారుల ఇంటి వద్దకే సిఎంఆర్ఎఫ్ చెక్కులు





**పలిమేల, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని పలిమెల మండలానికి 6 చెక్కులు మంజూరు చేసి ఇప్పించారు. పలిమెల మండలకు చెందిన చెక్కును వారి గ్రామం వద్దకే వచ్చి మంత్రి ఆదేశాల మేరకు పలిమెల మండలం – సర్వాయిపేట, పంకెన పలిమెల, గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి గౌరవ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు గౌరవ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ వారి గ్రామానికి వెళ్లి వారి ఇంటి వద్ద ఈ చెక్కులు అందజేశారు.

## కివి పాఠశాలలో పర్యావరణహిత మట్టి వినాయకుల తయారీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
వినాయక చవితి పర్వదినా న్ని పురస్కరించుకొని కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పాఠశాల యాజమాన్యం పిలుపుమేరకు విద్యార్థిని, విద్యార్థులు పర్యావరణ హిత గణనాథులను వివిధ రూపాలలో తయారుచేసినారు.అందులో ఆ చక్కగా తయారు చేసినటువంటి విద్యార్థి, విద్యార్థినిలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగినది.పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయకులని ఉపయోగించాలని, పూజలు చేయాలని సూచన చేశారు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రంగులను ఉపయోగించడం వల్ల అవి నీటిలో హానికరమైనటువంటి రసాయనాలను వెదజల్లి నీరు కలుషితం అవుతుందని తెలియజేశారు.మండపాలలో వినాయకుల వద్ద కేవలం భక్తికి సంబంధించినటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని, పద్యాలు శ్లోకాలు నిత్య పూజా విధానాలు నేర్చుకోవాలని, విద్యార్థినీ, విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసిరజని, అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకంటి చంద్రయ్య సేవలు మరువలేనివి

### -మాజీ ఎమ్మెల్యే, రవీంద్రకుమార్



**చింతపల్లి, సెప్టెంబర్ 6 ( నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో శుక్రవారం జరిగిన చంద్రయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రయ్య చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రయ్య గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ తలలో నాలుకలాగా, ప్రజలలో ఒకడిగా, ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. చంద్రయ్య లేని లోటు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, భౌతికంగా ఆయన మన ముందు లేకపోయినా , చంద్రయ్య ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, వింజమూరు రవి, దండేటికర్ విజయ ప్రసాద్, దండేటికర్ మోహన్, బిచ్చ నాయక్, ఆరెకంటి రాధాకృష్ణ, ఏ జంగయ్య, వీరయ్య, శంకరయ్య, పోలే చిన్న, విజయ్ కుమార్, భార్గవ్, మురళీ, లక్ష్మయ్య, వీరేష్, సంజీవ, వెంకటయ్య, అబ్బయ్య, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పుజిద్దాం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడదాం



**కాటారం సెప్టెంబర్ 04 నినాదం న్యూస్ :**
కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి శుక్రవారం ప్రదర్శించారు. మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడదాం.. అనే నినాదంతో విద్యార్థులు స్వయంగా మట్టితో విగ్రహాలను తయారు చేశారు. తాము తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను పూజల కోసం పలువరికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేసిన విగ్రహాలను జలవనరుల్లో నిమజ్జనం చేస్తే కాలుష్యం పెరుగుతుందని, విద్యార్థులు ఇప్పటి నుంచే పర్యావరణంపై అవగాహన కల్గి ఉండటం అవసరమని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావులు అన్నారు. అనంతరం విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

**స్పందనకు వందనం**

## బాదేపల్లిలో విచారణ షురూ..

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 06(నినాదం న్యూస్):**
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాబార్డ్ రుణాల ద్వారా నిర్మించిన గోదాముల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని శుక్రవారం నినాదం దినపత్రిక వెలుగులోకి తీసుకు వచ్చింది. దీంతో మహబూబ్ నగర్ సహకార శాఖ దిద్దుబాటు చర్యలకు దిగింది. అందులో భాగంగా శుక్రవారం జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కల్పన, జూనియర్ ఇన్సిపెక్టర్ మరియు ఆడిటర్ సాదత్ అలీ విచారణ చేపట్టారు. శుక్రవారం బాదేపల్లి పిఎసిఎస్ కు చేరుకుని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నాగసాల సమీపంలో నిర్మించిన గోదాం వద్దకు చేరుకొని గోదాం నిర్మాణం తీరును పరిశీలించారు. గోదాం నిర్మాణానికి వినియోగించిన నిధులపై వారు క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాం నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన భూమి రికార్డులను వారు క్షుణ్ణంగా పరిశీలించి పరిశీలించారు. నిర్మాణం చేపట్టిన పలు రికార్డులను చూపించాల్సిందిగా సూచించారు. దీంతో సోమవారం రికార్డులను అందుబాటులో ఉంచుతామని పాలకవర్గం సూచించింది. దీంతో సోమవారం బాదేపల్లి పిఎసిఎస్ కార్యాలయం చేరుకొని మరో మారు చేరుకుని రికార్డ్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది.

## ప్రమాద భరితంగా బోడవోని చెరువు

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్:**



జిల్లా పరిధిలోని భూత్పూర్ మండలం లోని అమిస్తాపూర్ వద్ద ఉన్న బొడవోని చెరువు ప్రమాద భరితంగా మారిండంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలతో చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతుంది. కాగా చెరువు కట్టపై లోతైన గుంతలు పడడంతో పాటు , కట్ట కోతలకు గురి కావడం, చెరువు కట్ట పొడవున కొద్ది దూరం పగుళ్లు వచ్చి కట్ట మెత్తబడడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. కాబట్టి రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టను మరమ్మత్తులు చేసి తెగిపోకుండా చూడాలని కోరుతున్నారు.

# పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
పరిసర ప్రాంతాల్లో నిలువ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం నుండి పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి, ఘనపూర్ మండలంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గనప సముద్రం రిజర్వాయర్, కర్నెతాండా, గోపాలపేట మండలంలో పర్యటించారు.

**వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకోండి**

పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి గ్రామంలో వ్యవసాయ రుణమాఫీ కానీ రైతుల నుండి వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ దరఖాస్తు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడిన కలక్టర్ రైతులు ఆందోళన పడవద్దని వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన 25 మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉందని వ్యవసాయ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేయించాలనీ జి.సి.డి. ఒ శుభలక్ష్మీనీ కల్కర్ ఆదేశించారు. ఘనపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయిన నేపథ్యంలో కలక్టర్ విద్యాలయాన్ని సందర్శించారు. డెంగ్యూ నమోదు కావడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలో శుభ్రత చేయించాలని, నిలువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ఎందుకు వస్తాయి అనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు.
గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే చేసిన భూమికి పెగ్మార్కింగ్ పూర్తి చేయాలని , అవార్డు పాస్ చేసి ఇరిగేషన్ అధికారులకు స్థలం అప్పగించాలని సూచించారు.అనంతరం కర్నెతాండ సందర్శించి అక్కడ నీస్తున్న వృద్ధాశ్రమ భవనం, నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ భవనానికి విద్యుత్, దర్వాజలు త్వరగా అమర్చి పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ ను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, జి.సి.డి. ఒ శుభలక్ష్మి, ఘనపూర్ తహసిల్దార్ పాండు, ఎంపిఓ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కార్యవర్గం ఏర్పాటు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ కార్యవర్గమును ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ఐలాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, ఉపాధ్యక్షులుగా నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్దిరాజు, ప్రధాన కార్యదర్శిగా డిచ్ పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర విట్టల్, సంయుక్త కార్యదర్శిగా మోర్తాడ్ జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ బి.గంగాధర్, కోశాధికారిగా నిజామాబాద్ బాలుర(ఖిల్లా) కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఏ.కాలిక్, మహిళా ప్రతినిధిగా ఆర్మూర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జహాన్, కార్యవర్గ సభ్యులుగా బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్, మాక్లూరు కళాశాల ప్రిన్సిపాల్ గంగారాంలు ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా భీంగల్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి వ్యవహరించనున్నారు.

## పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేశ కుమార్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :** పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ నియమిస్తూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గె ఉత్తర్వులు జారీ చేశారు. రాజకీయ జీవితం ప్రారంభం నుంచి మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఎన్ ఎస్ యూ ఐ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన మహేశ్ కుమార్ గౌడ్ అంచెలంచెలుగా ఎదిగారు. ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. కాంగ్రెస్ అధిష్టానం మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పదవి అప్పగించి విధేయతకు పట్టం కట్టింది. రెండు సార్లు ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగిన మహేశ్ కుమార్ గౌడ్ ఓటమి పాలయ్యారు. వైఎస్ హయంలో మహేష్ కు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్ పగ్గాలను చేపట్టిన వారిలో జిల్లా నుంచి ధర్మపురి శ్రీనివాస్ మొదటి వారుకాగా, బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ రెండో వ్యక్తిగా నిలిచారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ రాష్ట్ర కమిటీ నాయకత్వం జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బొబ్బిలి నర్సయ్యకు అవకాకాశం కల్పించింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ అధ్యక్షతన సీనియర్ జర్నలిస్టుల బృందం మర్యాద పూర్వకంగా రాష్ట్ర మీడియా ఆకాడమి ఛైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డిని, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీని కలిసి సన్మానించారు. కన్వీనర్ గా ఎన్నిక అయినా బిబ్బిలి నర్సయ్యను ఆకాడమి ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీలు సన్మానించారు. కొత్తగా ఎన్నిక అయిన నిజామాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా (తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోషియేషన్) ఆధ్యక్షులు రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ లను కూడా ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీలు సన్మానించారు. అనంతరం చట్టం పత్రిక ప్రత్యేక సంచికను మీడియా ఆకాడమి ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న ఖచ్చితమైన జర్నలిస్టులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు రావాలని, క్షేత్ర స్థాయిలో కొందరి డబ్బులకు కార్డులు అమ్మి అనర్హులకు ఇవ్వడాన్ని అడ్డుకోవాలని సూచించారు. ఈ ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత మనదే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, ఆనారోగ్యాలతో చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు మీడియా అకాడమి ద్వారా ఆర్థిక చేయూత ఇస్తున్నామని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో మరణించిన జర్నలిస్టులు నిజామాబాద్ నర్సింహాచారి, గంగాధర్ కోటగిరి, బోధన్ కు చెందిన మరో జర్నలిస్టు కుటుంబంతో పాటు అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎన్ శ్రీనివాస్, కబురు శ్రీనివాస్ లకు ఈనెల 8న చెక్కులు అందజేయనున్నట్లు తెలిపారు.

## పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక



**వెల్గటూర్,సెప్టెంబర్06(నినాదం న్యూస్):**
ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని వెల్గటూర్,ఎండపల్లి మండల శాఖల పిఆర్టియు నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి,బోయినపెల్లి ఆనందరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వెల్గటూర్ మండల అధ్యక్షుడిగా సిహెచ్ నర్సింగం,ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీధర్ రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి,కార్యదర్శి త్రిభువన్ దుర్గే,మహిళా కార్యదర్శిగా పి.జమునలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా ఎండపల్లి మండల అధ్యక్షుడిగా నిమ్మ రవి,ప్రధాన కార్యదర్శి జోగం శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.ప్రశాంత్,కార్యదర్శి జి.తిరుపతి, మహిళా కార్యదర్శి పి.వనితలత లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు కోరారు.

# వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 06(నినాదం):**
బారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. బారీ వర్షాలు వరద తాకిడికి గురైన ములుగు జిల్లా గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, మార్తనేనిధర్మారావు, మాజీ ఎమ్మెల్యే కాసం వెంకటేశ్వర్ల బృందంతో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్బంగా వరద తాకిడికి గురైన పంట పొలాలు పరిశీలించిన ఆయన పిడుగుపాటుకు గురై మృతి చెందిన నార్లపూర్ గ్రామానికి చెందిన పుట్ట మహేష్ కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వరదల కారణంగా ములుగు జిల్లాలో పంటలకు బారీ నష్టం జరిగిందని, అనేక మంది రైతుల పంట పొలాలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గోవిందరావుపేట పస్రాగ్రామంలోని గుండ్లవాగు ఉధృతి కారణంగా సుమారు వంద ఎకరాల్లో పంట నీట మునిగి నష్టం జరిగిందని ఆయన తెలిపారు. పంట నష్టపోయిన రైతులకుఎకరానికి రూ.50వేలు, పిడుగుపాటుతో మృతి చెందిన మహేష్ కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం అడవిలో ఎన్నడూ లేని విధంగ ప్రకృతి విపత్తు చోటు చేసుకుందని, అడవిలో వందల వృక్షాలు నేలమట్టం కావడం పర్యావరణానికే పెద్ద పెట్టు అని అన్నారు. ఈ విపత్తును కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. బారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులు, బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి భరోసా కల్పించాలని, పంట నష్టం అంచనా వేయడంలో జాప్యం చేయడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎంపీ ఆరూరి రమేశ్, అజ్మీరా ప్రహ్లాద్. కొత్త సురేందర్, రాజు నాయక్, జవహర్లాల్, రవింద్రాచారి, భర్తాపురం నరేశ్,జాడి వెంకట్, కృష్ణాకర్ రావు, రవిందర్ రెడ్డి, నగరపు రమేశ్, సుధాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,మల్లెల రాంబాబు,గాదం కుమార్, మల్లేశ్ ,రాజశేఖర్,ఆకుల సత్యం,

## దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు

### -మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు లార్వా విడుదల చేసి దోమల పెంపుదల చేస్తుందని, దోమలు నివారించడం తప్పనిసరి అని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని దుర్గాకాలని విద్యోదయ పాఠశాల, అంబేద్కర్ కాలనీ లో నిల్వ ఉన్న నీటిలో గంబూషియా చేపలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో దోమ కాటు వల్ల విష జ్వరాలు పెరగకుండా గంబూషియా చేపలను నిల్వ ఉన్న నీటిలో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ చేపలు నిల్వ ఉన్న నీటిలో దోమలు వదిలే లార్వాలను తిని వాటిని పెరగకుండా చేస్తుందని, దీని వల్ల దోమల నివారణకు తోడ్పడుతుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ .రాజిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాషా, జవాన్లు సంపత్, రవి, సారయ్య, రాజులతో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సదస్సు జయప్రదం చేయండి



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
ఈనెల 10న కరీంనగర్ పట్టణం పద్మనగర్ ఇందిరా గార్డెన్ నిర్వహించే షెడ్యూల్ ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణపై సదస్సు జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డా" బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని షెడ్యూల్డు కులాల ప్రజలకు సమ న్యాయం జరిగేలా రాజ్యాంగంలో రిజర్వేషన్ ల ద్వారా హక్కులను అధికారాలను కల్పించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు జనాభా పరంగా దాదాపు 80 లక్షలు మంది ఉన్నారని ఉమ్మడిగా ఉన్న ఎస్సీ కులాలలో విద్య, ఉద్యోగ రంగాలలో మెజారిటీ ఉద్యోగాలలో కొంత మంది మాత్రమే లబ్ధి పొందారని ఆయన అన్నారు. జనాభావరంగా ఎక్కువ శాతంలో ఉన్న మాదిగలకు విద్య, ఉద్యోగరంగాలలో సంక్షేమ పథకాలలో అన్యాయం జరుగుతుందని గ్రహించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ముంద క్రిష్ణ మాదిగ మాదిగల షెడ్యూల్డు కులాల ఏ బి సి డి వర్గీకరణ చేస్తే తప్ప మాదిగలకు న్యాయం జరగదని సుమారు 30 ఏళ్ళపాటు, మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు మరియు జిల్లాలో 9 రోజుల పాటు అమరణ నిరహార దీక్ష చేసి జైలు జీవితం గడిపినటువంటి గజ్జెల కాంతం ఇంకా మాదిగ రాజకీయ నాయకులు ఎంతో మంది సుదీర్ఘ పోరాటం, ప్రాణత్యాగం చేయడం వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలు రాంచంద్రరావు కమీషన్ మరియు ఉషామెహారా కమీషన్లు ఎస్సీల వర్గీకరణ న్యాయమైనదని చెప్పడం జరిగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయడం వలన మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందినవి. కానీ కొంతమంది. స్వార్ధ పరుల వలన వర్గీకరణ ఆగి పోయినదని అన్నారు. మందక్రిష్ణ మాదిగ మాదిగల నిరంతర పోరాటం వలన భారత ప్రధాన న్యాయస్థానం (సుప్రీం కోర్టు) షెడ్యూల్డు కులాల ఏ బి సి డివర్గీకరణ చేయాలని చెప్పి ఆయా రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పును ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తారని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 15% రిజర్వేషన్ అమలు చేయాలని సెప్టెంబర్ 10న కరీంనగర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో షెడ్యూల్డు కులాల వర్గీకరణపై సదస్సు నిర్వహించడం జరుగుతుంది. కావున మాదిగ సోదర సోదరీమణులు మాదిగ ఉపకులాలు పాల్గొని విజయవంతం చేయలన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ

**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆవోపా ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. శుక్రవారం జమ్మికుంట పట్టణం లో అవోపా అధ్యక్షులు కె ఆర్ వి నరసయ్య ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను అవోపా సభ్యుల చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకొని. ప్రతి సంవత్సరం అవోపా ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారుచేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే అవి తొందరగా కరగవని దానితో నీటి కాలుష్యం పెరిగిపోతుందని వారు తెలిపారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

### -వాసవీ వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ



**జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) :**
మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆమె సూచించారు. కాలుష్య రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకొని గణపతిని పూజిస్తే సకల శుభాలు జరుగుతాయని ఆమె అన్నారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం వల్ల నిమజ్జనం తర్వాత మనం వేసే విగ్రహాల తోని చెరువులోని జీవరాసులు చని పోతాయని కాబట్టి మట్టి విగ్రహాలను పూజించి నిమజ్జనం చేద్దామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత ప్రధాన కార్యదర్శి వ్యాంసాని భాగ్యలక్ష్మి కోశాధికారి రేవతి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**వనితా క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం....**
వాసవి పంట క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న వైశ్య జర్నలిస్టులకు చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతిక్షణం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన తమ గొంతును వినిపిస్తున్న జర్నలిస్టుల సేవలు మరువ లేనివని ఆమె కొనియాడారు. ఎలాంటి లాబాపేక్ష లేకుండా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్న జర్నలిస్టులకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఆ అయిత రాధాకృష్ణ,(నినాదం) భూపతి సంతోష్ కుమార్ (మన వార్త సీఈవో) లకు శాలువాతో సత్కరించి సన్మానించారు.

## మానవత్వం చాటుకున్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి

### -మృతురాలి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన,తిప్పని రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి. శుక్రవారం రాజేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆమె కుమారునికి తిప్పని రమేష్ కు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజేశ్వరి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆ భగవంతుడు వారికి మనోబలాన్ని ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్,ఇల్లంతకుంట సర్పంచ్ సురేందర్ రెడ్డి, అమృత ప్రభాకర్, సమీండ్ల ప్రకాష్,తిప్పని సమ్మయ్య పోతిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ చేపూరి మొగిలి, మాజీ ఉపసర్పంచి తిప్పని సంతోష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్




**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను శుక్రవారం హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ మహేష్ గౌడ్ నియామకం సంతోషం కలిగించిందని రాబోయే రోజుల్లో ఆయన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎవరైనా అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్):**




స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో విద్యార్థులందరూ ఘనంగా వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు . విద్యార్థులు మట్టి గణపతిని ఆట పాటలతో ఊరేగింపు గా తీసుకువచ్చి ప్రతిష్టించి పూజలు చేసి మంచి విద్యాబుద్దులు ప్రసాదించమని వేడుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణనాథుని స్మరించుకుంటూ నృత్య,గానాలు చేశారు. మట్టి గణపతిని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి అంటూ విద్యార్థులు నినాదాలు చేసి మట్టి గణపతి ప్రాముఖ్యత ని గూర్చి అందరికీ వివరించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కరీంనగర్ పట్టాన ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు,రమణ, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై దాడికి దిగడం దురదృష్టకరం

- నగరపాలక సంస్థ లో అధికారుల పై చేసిన గొడవకు నిరసనగా టీఎన్జీవో నాయకులు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగ సిబ్బంది ధర్నా.
- అధికారి పై దుర్భాషలాడి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని శిక్షించాలని డిమాండ్ : టీఎన్జీవో




**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ ):**
విధి నిర్వహణలో ఉన్న నగరపాలక సంస్థ ఉద్యోగి పై ఓ పాలకవర్గ సభ్యురాలి భర్త దుర్భాషలాడుతూ గొడవకు దిగడం చాలా బాధకరమని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ధారం శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో నిన్న అధికారి పై జరిగిన గొడవకు నిరసనగా శుక్రవారం రోజు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట టీఎన్జీవో సంఘం, మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు ఉద్యోగ సిబ్బంది ధర్నాకు దిగారు. నల్ల బ్యాడ్జీలు ధరించి మున్సిపల్ ఉద్యోగుల పై గొడవకు దిగి దుర్భాషలాడిన వారిని శిక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు . ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వారి పై చట్ట పరమైన చర్యలు తీస్కోవాలని అధికారులు ఉద్యోగ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ,సుదూర ప్రాంతాల నుండి ఉద్యోగ రిత్యా వచ్చి నగరపాలక సంస్థలో ప్రజలకు సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగుల పై గొడవకు దిగడం, దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. మా ఉద్యోగుల పై దాడి చేసిన వారిని చట్ట పరంగా కఠిణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగులు అంకిత భావంతో ఉదయం 4 గంటల కే విధుల్లో చేరి ప్రజల రక్షణ కోసం రోడ్లు శుభ్రం చేసి చెత్తను సేకరించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ప్రతి రోజు సకాలంలో నీరు సరఫరా చేయడంతో పాటు చనిపోయిన కలెబరాలను తొలగిస్తూ,విష జ్వరాలు రాకుండ ప్రతి ఉద్యోగి ప్రజల క్షేమం కోసం పని చేస్తారని అన్నారు. కోవిడ్ సమయంలో కూడ మున్సిపల్ అధికారులు ఉద్యోగులు తమ ప్రాణాలు లెక్క చేయకుండ ప్రజలకు సేవలందించారని అలాంటి మున్సిపల్ అధికారులు, ఉద్యోగుల పై ధాడికి దిగడం చాలా దురదృష్టకరం అన్నారు. మీకు రాజకీయంగా ఏమైనా విభేదాలు ఉంటే మీకు మీరే దూషించుకొవాలే తప్ప మీ విబేదాలను మా ఉద్యోగులకు రుద్ది ఇలా దురుసుగా ప్రవర్తించి ధాడికి దిగడం శోషనీయమని అన్నారు. తెలంగాణ ఎన్జీవో పక్షాన ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎవరైన మా ఉద్యోగుల పై దుర్భాషలాడి ధాడికి దిగితే పెద్ద ఎత్తున ఆంధోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఉద్యోగుల పై ధాడికి దిగిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ సువార్త మాట్లాడుతూ,అధికారులు, ఉద్యోగుల నుండి సామరస్యంగా పనులు చేస్కోవాలే తప్ప మా ఉద్యోగుల పై దురుసుగా ప్రవర్తించడం సరి కదన్నారు. సుధూర ప్రాంతాల నుండి ఉద్యోగ రిత్యా వచ్చి ప్రజలకు సేవలందించే మా ఉద్యోగులను భయపెట్టి పనులు చేయించుకోవడం మంచిది కాదన్నారు. సామరస్యంగా ప్రతి సమస్యను పరిష్కరించడానికి మేము సిద్దంగా ఉన్నామని... ప్రజలకు సేవలు అందించడం మా బాధ్యత అన్నారు. అలాంటి మా ఉద్యోగుల పై దుర్భాషలాడి ధాడి చేయడం చాలా బాధకరం అన్నారు. మరో వైపు ఎగ్జిక్యూటివ ఇంజనీర్ యాదగిరి మాట్లాడుతూ,మా మున్సిపల్ ఉద్యోగులు అహర్నిశలు కష్టపడి ప్రజలకు సేవలందిస్తున్నారని అలాంటి మా ఉద్యోగుల పై దాడులు చేయడం దుర్భాషలాడటం సరి కాదన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నుండి రెగ్యులర్ ఉద్యోగి వరకు ఎవ్వరి పైన ధాడికి దిగినా పెద్ద ఎత్తున ఆంధోళనలు చేస్తామని హెచ్చరించారు. మా పై ధాఢి చేసిన వారిని అరెస్టు చేసి కఠిణంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమం లో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ యాదగిరి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ధారం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు హర్మింధర్ సింగ్, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గం గూడ ప్రభాకర్, రాగి శ్రీనివాస్, ఉమెన్ చైర్ పర్సన్ ఎరుమల్ల శారద, టీఎన్జీవో నాయకులు తోట రామస్వామి, శంకరయ్య, సుమంత్ రావు, కిరణ్ కుమార్ రెడ్డి, కర్నాకర్, రాజేశ్వరరావు, వెంకన్న, లవకుమార్, నారాయణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ ):**
బీఆర్ఎస్ పార్టీ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ఆర్%ఽ% బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు జరిగిన అవమానాన్ని ఖండిస్తూ తాను అక్కడి వెళ్లి సంఘీభావం తెలుపడం జరిగిందని తెలిపారు.అలాగే ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్నామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందని వివరించారు. అలాగే వరదలో మత్స్యకారుడు గల్లంతు కావడంతో అధికారులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు, ఏడు గంటల తరువాత, అతడి మృతదేహం లభించడం జరిగిందని అన్నారు.ఈ



విలేకరుల సమావేశంలో మానకొండూర్ పార్టీ అధ్యక్షులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బెజ్జంకి, మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

## నేత్రదానం చేద్దాం మరొకరికి చూపును ప్రసాదిద్దాం

- నేత్రదానం అభయ దానం పై అవగాహన కలిగిస్తూ భారీ ర్యాలీ
- నేత్ర, అవయ దానాలపై అపోహలు వద్దు
- సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని,సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,యోగా గురువు మచ్చ గిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. శుక్రవారంజమ్మికుంట పట్టణంలోని నిత్య యోగా సాధన సెంటర్లో, యోగా సాధన చేస్తున్న వారితో జమ్మికుంట పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో నేత్రదానం చేద్దాం అంధులకు చూపు నిద్దాం అవయవదానం చేద్దాం పునర్జన్మను ప్రసాదిద్దాం.. దేహ దానం చేద్దాం -వైద్య విద్యకు తోడ్పడుదాం జీతే జీతే రక్తదాన్-జాతే జాతే నేత్రదాన్ అనే నినాదాలు ఇస్తూ, కరపత్రాలు పంచుతూ ర్యాలీ కొనసాగించారు.చివరగా యం.నరహరి మాట్లాడుతూ మనిషి బ్రతికి ఉన్నప్పుడు రక్తదానం,ఒక కిడ్నీ,కొంత భాగం కాలేయం, మహిళలు తల వెంట్రుకలు దానం చేయవచ్చన్నారు. మరణాంతరం నేత్రదానం వలన అంధులకు చూపును,అవయవ దానం వలన ఆరిపోయే బాధితులకు ఆయుష్షు ను, శరీర దానం వలన వైద్య పరి శోధనకు ఉపయోగ పడవచ్చని అన్నారు. అంధుల ను చూసి అయ్యో పాపం అనకుండా నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలన్నారు.మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించ కుండా ఇంటి వద్దనే ఈ కార్నియా పొరలను సేకరిస్తారన్నారు.15 లక్షల పైగా అంధులు ఉండగా ఇందులో 60 శాతం మంది 12 సంవత్సరాల లోపు బాలబాలికలు ఉండడం బాధాకరమన్నారు... చనిపోయిన తర్వాత మనకు ఎందుకు ఉపయోగపడని ఈ శరీరభాగాలు మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన యోగా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు యోగ సాధకులు బచ్చు వీర లింగం బచ్చు భాస్కర్ రావి కంటి రవీందర్ చిదురాల శ్రీనివాస్ ఒల్లాల బాపు శెట్టి అయిత యుగంధర్ డాక్టర్ సురేష్ బాబు చిటికేసి నందయ్య వీరారెడ్డి ముంజాల స్వామి గౌడ్ ముత్యాల జగదీశ్వర్ వ్యాంసాని రమేష్ మనోహర్ గర్రెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టి గణపతుల అవగాహన ర్యాలీ

**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ ):**
సమాజంలో ప్రతి ఒక్కరు సామాజికంగా మెదలలాని పర్యావరణాన్ని అన్ని కోణాల్లో పరిరక్షించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసినటువంటి మట్టి గణపతుల అవగాహన సదస్సుకు మట్టి గణపతుల వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి ప్రాథమిక విధి అని తెలుపుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్లో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణంలో ఉన్న వనరులు తగ్గిస్తాయని మానవాళికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని చెప్పారు. ప్రజల్లో చైతన్యం కల్పించాడానికి పర్యావరణ పరిరక్షణకు చేయూతనివ్వటానికై నేడు భగత్నగర్ లోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులచే మట్టి గణపతుల అవగాహన ర్యాలీని నిర్వహించడమే కాకుండా ప్రజలకు మట్టి గణపతుల ప్రతిమలను పంపిణి చేయడం జరిగిందని చెప్పారు.పాఠశాల వద్ద అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించగా, ఈ ర్యాలీ గీతాభవన్ వరకు కొనసాగిందని చెప్పారు. ర్యాలిలో భాగంగా విద్యార్థులందరు గణపచి మాస్కును ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు చైతన్యవంతమైన నినాదాలతో అలోచింపచేశారు. మట్టి




గణపతికి జై మట్టి గణపతియే మహాగణపతి, మట్టిగణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం తదితర నినాదాలు చేసి ప్రజల్లో నూతన ఒరవడిని సృష్టించారు.పంపిణిలో భాగంగా సుమారు 300 ప్రతిమలను నగర ప్రజలకు అందజేశారు. స్వీకరించిన వారు నరేందర్ రెడ్డి ని చాలా ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులం కాబట్టే మాపై అక్రమ కేసులు

**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ )**
తీగలగుట్టపల్లిలోని లక్కిరెడ్డి సుకన్య అనే మహిళ మాకు తెలిసిన మహిళ కు చెందిన టౌన్ ప్లానింగ్ సమస్యపై నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ టీసీఎస్ నవీను గతంలో ఫిర్యాదు చేయగా అతను రెండుసార్లు నోటీసులు జారీచేశారని 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్ర శేఖర్ అన్నారు. శుక్రవారం రోజున హెూటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నవీన్ బదిలీకాగా అతని స్థానంలో టౌన్లైనింగ్ సూపర్వైజర్ టీపీఎస్గా తెజస్విని బాధ్యతలు చేపట్టింది. అప్పటి నుంచి ఈ సమస్యపై టీపీఎస్ తేజస్విని వద్దకు వెళ్లి అడగగా పెడచెవిన పెడుతోంది. గురువారం సాయంత్రం సుమారు 6,00 గంటల సమయంలో బాధితురాలు సుకన్యతో కలిసి టీపీఎస్ తేజస్వినికి దగ్గరకు వెళ్లి స్పీకింగ్ నోటీసులు ఇవ్వాలని అడిగాము. టీసీఎస్ తేజస్వినికి సమస్యపై పూర్తి అవగాహన ఉండి కూడా చైన్మెన్ను పిలిచి అడగడం, మా ముందే ఫైల్ పకున పెట్టడం జరిగింది. ఇదేంటని ప్రశ్నిస్తే మాజీ కార్పొరేటర్ను, ప్రస్తుత కార్పొరేటర్ భర్తనైన నా మోహంపైనే ఫైల్ విసిరి వేసింది. ఆ ఫైల్ను పట్టుకొని కమిషనర్కు ఫిర్యాదు చేసేందుకు కమిషనర్ చాంబర్కు వెళ్లగా, అప్పటికే కమిషనర్ చాంబర్కు చేరిన టీపీఎస్ తేజస్విని నాపై కమిషనర్కు తప్పుడు సమాచారం అందించింది. ఈ క్రమంలో కమిషనర్కు విషయం



చెప్పేందుకు నేను ప్రయత్నించగా కమిషనర్ నన్ను గెట్ ఔట్ అంటూ దురుసుగా మాట్లాడడం జరిగింది. కమిషనర్ హెూదాలో ఉండి కూడా మాజీ ప్రజాప్రతినిధితో మీరు ఇలా మాట్లాడడమేంటని ప్రశ్నించాను. సామాన్య ప్రజలు వచ్చినా సక్రమంగా సమాదానం చెప్పాల్సిన మీరు దురుసుగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని సూచించినప్పటికీ కమిషనర్ పట్టించుకోలేదు. ఇటీవల బల్దియాలో జరుగుతున్న అవినీతిపై నేను నా భార్య ప్రస్తుత కార్పొరేటర్ మెండి శ్రీలతతో కలిసి నిర్విరామ పోరాటం చేస్తున్న మాపై ఇలా వ్యవహరించిన తీరు జుగుప్సాకరంగా ఉంది . ప్రజా సమస్యలు మాట్లాడేందుకు వెళితే దళితుడనైన నా మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు.

## పిసిసి అధ్యక్షుడిగా మహేష్‌కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్):**
నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మహేష్ కుమార్ గౌడ్ చైర్మన్ గా నరేందర్ రెడ్డి డైరెక్టర్ గా పనిచేశారు.అనంతరం అదే కార్పొరేషన్ కు నరేందర్ రెడ్డి చైర్మన్ గా పనిచేశారు.

## మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం

- పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకంపై హర్షం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ ):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నూత నంగా పీసీసీ అధ్యక్షుడిగా నియమి తులైన మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం.పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ హై కమాండ్ నియమించడంతో వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్ ఎస్ యు ఐ నుంచి చాలాకాలం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడి గా నియమితులు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాల కు తోడు పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టవంతంగా తయారవు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరు పార్టీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం ఇస్తుందని, ఇందుకు నిదర్శనం పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమిం చడమేనని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీని ఇంటింటా పటిష్టవంతంగా తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ కు హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని వెలిచాల రాజేందర్ రావు చెప్పారు.

## పండుగ వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

**జగిత్యాల సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
పండుగ వాతావరణంలో శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు.శుక్రవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విశ్వ హిందు పరిషత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేసినప్పుడు పాత వైర్లను ఉపయోగిస్తే షాట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉన్నందున కొత్త వైర్లను ఉపయోగించాలని, లూజ్ కనెక్షన్ ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వైర్లను ఎక్కడి నుండి కనెక్ట్ చేసుకున్నారు అనేది చాలా ముఖ్యమని సూచించారు. దీనిపై మండపాల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి డి.జె సౌండ్లకు అనుమతి లేదని వివరించారు. అలాగే ఆసుపత్రుల వద్ద కానీ, పాఠశాలల దగ్గర కానీ గణేష్ మండపాలు ఏర్పాటు చేసి వారికి ఇబ్బంది కలిగించ కూడదని తెలిపారు. ఈ నెల 16, 17 రెండు రోజులు నిమజ్జనం ఉన్నందున శాంతియుతంగా జరుగుటకు సహకరించాలని కోరారు. అలాగే ఎటువంటి అవాంతరాలకు తావులేకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చ గొట్టే విధంగా వాట్సాప్ ఫేక్ సందేశాలు పంపిస్తుంటారని వాటిని 1930 కి ఫోన్ చేసి తెలిపినచో అటువంటివి తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విశ్వమంతా వినాయకుడు



విఘ్నాలను పోగొట్టేందుకు ఒక దేవతను పూజించడం అనేది మన దేశంలో మాత్రమే కాకుండా అన్ని ప్రాచీన నాగరికతల్లోనూ కనిపిస్తుంది. గ్రీకు వారు దర్శినస్ అని పిలిచినా, రోమన్లు జేనస్ అని, ఈజిప్షియన్లు గునీస్ అని పిలిచినా వారంతా వినాయక రూపాలే. భారతీయుల వినాయక ఆరాధనా సంప్రదాయాన్ని ప్రపంచం నలుమూలలా విస్తరింప చేశారు. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో క్యారెట్ పట్టుకున్న వినాయకుణ్ణి గర్భధాతు గణపతి అంటారు. ఈ గణపతి విగ్రహాలు చైనా, జపాన్ దేశాల్లో లభించాయి. ఆగ్నేయాసియా దేశాలలో భారతీయులకు వాణిజ్య సంబంధాలు ఉండడం వల్ల భారతదేశానికి వెలుపల కూడా మన నాగరికత విస్తరించింది. అందులో ప్రముఖంగా చెప్పుకోవలసింది గణపతి ఆరాధనను గురించే.

**కొలంబస్‌కు ముందు నుంచి...** ప్రాచీనకాలం నుంచే అమెరికాలో వినాయకుడి ఆరాధన ఉంది. దివాన్ చమన్ లాల్ తన 'హిందూ అమెరికా' అనే గ్రంథంలో కొలంబస్ అమెరికా ఖండాన్ని కనుగొనే ముందే (1492) హిందువులు అక్కడికి చేరారనీ, వినాయకుని ఆరాధించారని అభిప్రాయపడ్డారు. అమెరికా ఖండంలోని పెరూ, మెక్సికోలలో ఇంకా తెగకు చెందిన ఆదివాసులలో గణపతి ఆరాధన ఉన్నట్లు ఆధారాలు లభిస్తున్నాయి.

**లంకా ద్వీపంలో గణేశుడు...** శ్రీలంకలోని 'పోలిన్నరువ' సమీపంలోని శివాలయంలోని ఒక స్తంభంపైన చతుర్భుజాలు, చేతిలో కుడుమును కలిగి ఉన్న వినాయకుని శిల్పం ఉంది. కొలొంబోకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలో 'కటర్ గమ్'లో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయంలో వినాయకునికి ప్రత్యేక సన్నిధి ఉంది. ఈ వినాయకుడిని హిందువులతో పాటు మహ్మదీయులు, క్రైస్తవులు కూడా పూజించడం విశేషం.

**ఏనుగుల దొర...** చైనా భాషలో వినాయకుడిని 'కువాన్ షి-ఆయేన్' అని పిలుస్తారు. ఇక్కడి శాసనాల్లో వినాయకుని ఏనుగుల దొరగా పేర్కొన్నారు. చైనాలో క్రీ.శ. 531 ప్రాంతానికి చెందిన వినాయకుని శిల్పం ఒకటి 'కుంగ్-హ్సియన్' ఆలయ గోడలపై లభించింది. అలాగే 'తుని హువాన్' గుహలోని గోడలపై వినాయకుని విగ్రహం కనిపిస్తుంది. వీటిలో వినాయకుడు ఒక చేతిలో కమలం, మరో చేత 'చింతామణి' ని ధరించి ఉన్నాడు. అలాగే ఇద్దరు వినాయకులు ఒకరినొకరు కౌగిలించుకున్న రూపంలోని ప్రతిమ కూడా లభించింది. ఈ కవల వినాయక ప్రతిమ జపాన్ వినాయక ప్రతిమను పోలి ఉన్నది.

**బౌద్ధంలో వినాయకుడు...** గణపతి ఆరాధన 10వ శతాబ్దం నాటికి బాగా విస్తృతమైనట్లు తెలుస్తోంది. 'హేరంబ గణపతి'ని నేపాల్ లో ఆరాధిస్తారు. ఇక్కడ అనేక గణేశ కాంస్య విగ్రహాలు లభ్యమయ్యాయి. ఇక్కడ వినాయకునికి మూషికవాహనంతో పాటు సింహం కూడా వాహనంగా కనిపిస్తుంది. కొన్ని విగ్రహాల్లో ఒక కాలి కింద సింహం, మరో కాలి కింద మూషికం ఉండగా, మరికొన్నింటిలో రెండు కాళ్ళ క్రింద రెండు ఎలుకలు ఉండడం కనిపిస్తుంది. కాగా, ఈ దేశంలో బుద్ధుడు రాజగృహం వద్ద తన శిష్యుడైన ఆనందుడికి గణపతినీ స్తుతించే గణపతి హృదయాన్ని ఉపదేశించినట్లు ప్రచారంలో ఉంది. బౌద్ధ ప్రచారానికి శ్రీలంకకు చేరుకున్న మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడి కుమార్తె అక్కడ వినాయకుడి ఆలయాన్ని కట్టించినట్లు నేపాల్ దేశంలో ప్రచారంలో వుంది.

**మూడు కన్నుల దేవర...** జావాలో అత్యంత ప్రాచీనకాలం నుంచే వినాయక ఆరాధన ఉన్నది. జావాలోని గణపతి విగ్రహాల్లో 'డియాంగ్ ప్లే బ్యూ'లోని విగ్రహం ప్రధానమైంది. 13వ శతాబ్ది నాటి ఈ విగ్రహం కిరీటాలంకృతునిగా కనిపిస్తుంది. బాలిద్వీపంలో 8, 9 శతాబ్దాలనాటి వినాయకుడి విగ్రహాలు అనేకం లభించాయి. వీటికి మూడు కన్నులు ఉండడం విశేషం.

**సుమో యోధుడు...** జపాన్‌లో వినాయకుని 'కాంగితెన్', 'వినాయక్ శోదెన్' అని వ్యవహరిస్తారు. కాంగి తెన్' అంటే శుభాన్నీ, సమృద్ధినీ ప్రసాదించేవాడు అని అర్థం. క్రీ.శ 806లో "కోబోదాయిష్" అనే బౌద్ధమ తస్తుడు జపనీయులకు వినాయకుడ్ని పరిచయం చేశారు. ఇద్దరు వినాయకులు ఒకరినొకరు కౌగిలిం చుకున్న రూపంలోని ప్రతిమలున్నాయి. రెండు, నాలుగు ఆరు, చేతులు కలిగి, వివిధ భంగిమలలో ఉన్న వినాయక విగ్రహాలు కూడా కనిపిస్తాయి. భక్ష్యపాత్ర, గొడుగు, ధనుర్బాణాలు, కందమూలాలను వినాయకుడు చేతులలో ధరించి కనిపిస్తాడు. సుమో యోధులను పోలిన విగ్రహాలు కూడా జపాన్ దేశంలో దర్శనమిస్తాయి.

**ఇస్లాం దేశాల్లో...** ఆఫ్ఘనిస్తాన్లోని కొన్ని ప్రాంతాల్లో నేటికీ గణపతి ఆరాధన సాగుతూ ఉంది. కాబూల్ నగరానికి దగ్గరలో ఉన్న 'సకరేధర్' లో వినాయకుడి విగ్రహం లభించింది. నిలుచున్న ఈ వినాయకునికి ఇరువైపులా రెండు గణాలు కనిపిస్తాయి. చతుర్భుజాలు కలిగిన వినాయకుడు తన రెండు చేతులనూ ఈ గణాలపై ఉంచాడు. ఈ విగ్రహం గుప్తులు లేదా కుషాణుల కాలం నాటిదై ఉంటుందని చరిత్రకారుల భావన.

**నాలుగు తలల గణపతి...** ప్రాచీన కాలం నుంచీ మన దేశంలో సాంస్కృతిక సంబంధాలను కలిగిన కాంబోడియలో గణపతి ఆరాధన అప్పటి నుంచే కనిపిస్తున్నది. 6వ శతాబ్దం నాటి అంకార్ వట్ శాసనం గణపతి ఆలయానికి బానిసలను దానం చేసినట్లు చెబుతున్నది. కాంబోడియాలోని 'చో చుంగ్ ద్రి' లో గణపతి ఆలయ శిథిలాలు ఇంటికి కనిపిస్తున్నాయి. 'కుక్ ట్రాప్యాంగ్ కుల్' దేవాలయంలో వినాయకుని విగ్రహాలు ఉన్నాయి. 'స్టేక్ థార్స్ కెండల్' మ్యూజియంలో నాలుగు తలల గణపతి విగ్రహం ఉంది.

**వియత్నాంలో...** ఈ దేశంలో గణపతి ఆలయాలను నిర్మించినట్లు 8వ శతాబ్దం నాటి శాసనాల్లో ఉంది. లభించిన అనేక వినాయకుడి విగ్రహాల్లో 'ద్విభుజ గణపతి' విగ్రహం అపూర్వమైంది. ఒక చేతిలో మోదక పాత్ర, మరొక చేతిలో చేతికర్రను ధరించిన వినాయకునికి తల బోడిగా ఉండడం, యజ్ఞోపవీతం, ఆభరణాలు లేకపోవడం దీని ప్రత్యేకతగా చెప్పవచ్చు.

**ఇతర దేశాలలో...** మయన్మార్ (బర్మా)లో 11వ శతాబ్దం నాటికే గణపతి ఆరాధన ఉన్నట్లు తెలుస్తున్నది. రంగూన్ మ్యూజియంలో ఆరుచేతుల గణేశ ప్రతిమ ఉన్నది. థాయ్ లాండ్, బ్యాంకాక్ ఆలయంలోని వినాయక విగ్రహం జకార్తా మ్యూజియంలో గణేశ విగ్రహం గణేశారాధనకు నిదర్శనాలు. మంగోలియాలో నాట్య గణపతి విగ్రహాలు లభించాయి. ఇండోనేషియాలో గణపతి బొమ్మతో ఉన్న కరెన్సీ వాడకంలో ఉన్నది. సయామ్ లో లభించిన వినాయకుడు కూర్మ వాహనుడు. ఆయన చేతిలో చింతామణి ఉండడం ఒక విశేషం.

రామకిష్టయ్య సంగనభట్ల...9440595494



## కొవ్వును కరిగిస్తే జీవక్రియల వేగం పెరుగుతుందిలా..!



ఆరోగ్యకర జీవనానికైనా, శారీరక శక్తిని పెంచేందుకైనా జీవక్రియల (మెటబాలిజం) పాత్ర అత్యంత కీలకం. కీలక శారీరక ప్రక్రియలను నియంత్రించే మెటబాలిజం రక్త ప్రసరణ, బరువు నియంత్రణలపై ప్రభావం చూపుతుంది. జీవక్రియల వేగం నెమ్మదిస్తేనే శరీరంలో కొవ్వు పెరుగుతుందనే అంచనాలకు విరుద్ధంగా శరీరంలో పేరుకుపోయిన అధిక కొవ్వు వల్లే మెటబాలిజం మందగిస్తుంది. కొవ్వును కరిగించడం ద్వారా మెటబాలిజంను ఎలా మెరుగుపరుచుకోవచ్చనే వివరాలను లైఫ్‌స్టైల్ ఫిట్‌నెస్ కోచ్ లూక్ కుటిన్హో ఇన్‌స్టాగ్రాం పోస్ట్‌లో వివరించారు. శరీరంలో కొవ్వును కరిగించి కండరాలను బలోపేతం చేసుకోవడం ద్వారా మెటబాలిజంను ప్రేరేపించవచ్చని చెబుతున్నారు. ఒత్తిడిని వదిలించుకోవడం, ప్రొటీన్ ఆహారం అధికంగా తీసుకోవడం, జంక్ ఫుడ్‌కు దూరం కావడం, ఉపవాసం వంటి పద్ధతుల ద్వారా కొవ్వును కరిగించి మెటబాలిజం వేగవంతం చేయవచ్చని లూక్ సూచిస్తున్నారు. వ్యాయామం ద్వారా క్యాలరీలను ఖర్చు చేస్తూ బరువు తగ్గవచ్చని చెబుతున్నారు. ప్రొటీన్ అధికంగా ఉన్న ఆహార పదార్ధాలను తీసుకుంటే ఎక్కువ సమయం ఆకలి కాకుండా ఉంటుందని తద్వారా తక్కువ ఆహారం తీసుకుని బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుందని లూక్ పేర్కొన్నారు. ప్రొటీన్ అధికంగా తీసుకోవడం ద్వారా జీవక్రియలు వేగవంతమై ఆరోగ్యానికీ మేలు చేకూరుతుంది. గాఢ నిద్రతో బరువు తగ్గడంతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. నిద్రలేమితో ఆకలిని నియంత్రించే హార్మోన్ లెవెల్స్ భగ్నమై అతిగా తినేందుకు ప్రయత్నిస్తుంటారని, గాఢ నిద్రతో ఈ సమస్యలను అధిగమించవచ్చని లూక్ చెబుతున్నారు. ఇక మనిషిని చిత్తు చేసే ఒత్తిడిని దూరం పెట్టడం అత్యంత కీలకం. ఒత్తిడితో సతమతమైతే అతిగా తినడం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. యోగ, మెడిటేషన్, వ్యాయామం వంటి ఒత్తిడిని దూరం చేసే యాక్టివిటీస్ అనుసరించాలి.

## అవని

### మీ ముఖం తెల్లగా కాంతివంతంగా ఉండాలంటే



ఇంటిపట్టున ఉంటే ముఖం బాగున్నట్లు బయటతిరుగుతుంటే కాస్త నల్లబడుతున్నట్లు అనిపిస్తుంది. పైగా అందరూ ఎందుక అలా నల్లపూస వైపుతున్నావు అని కామెంట్ చేసిన చాలా బాధనిపి స్తుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగాలని, చదువులని బయటకు వెళ్లని తప్పని స్థితి అలాంట పుడు మన ఇంట్లో ఉండే ఈ చిట్కాలతో ముఖాన్ని కాంతివంతంగా చేసుకోవచ్చు అవేమిటో చూస్తేద్దామా టేబుల్ స్పూను పంచదార పొడిలో స్పూను వేడినీళ్లు పోసి కలపాలి. దీన్లో రెండు టీస్పూన్ల పచ్చిపాలు, స్పూను అలోవెరా జెల్ వేసి కలపాలి. శుభ్రంగా కడిగిన ముఖానికి ఈ మిశ్రమాన్ని రాసి మర్దన చేయాలి. పది నిమిషాలపాటు ఆరనిచ్చి కడిగేయాలి. వారానికి మూడుసార్లు ఈ ప్యాక్ వేయడం వల్ల తేమ అంది, చర్మం పట్టులా నిగారింపుతో మెరుపులీనుతూ కనిపిస్తుంది. మన కూరల్లో వాడే జీలకర్ర ముఖవర్చస్సుకు చాలా బాగా ఉపయోగపడుతుంది. జీకర్ర రెండు కప్పుల నీళ్లో మరిగించి ఆ నీటితో ముఖం కడుక్కుంటే వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ 'ఈ' వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడానికి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అంతే కాదు! జీలకర్ర గింజలు మొటిమలు, వాటి తాలుకా మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. టాక్సిన్స్‌ను కూడా తొలగిస్తుంది తద్వారా చందమామలాంటి ప్రకాశవం తమైన ముఖం మీ సొంతం అవుతుంది. మంచి ఫలితాల కోసం క్రమం తప్పకుండా చేయండి. అలాగే ముఖం అందంగా ఉన్న జుట్టు దల్‌గా ఊడిపోతున్న అందంగా కనిపించరు కదా వీటితో పాటు మీ మిమల్ని మరింత అందంగా కనిపించేలా చేసేందుకు మీ శిరోజాలను ఈ చిట్కాతో సంరక్షించుకోండి.

**జుట్టు రాలడాన్ని తగ్గించే డికాషన్....** మరుగుతున్న రెండు గ్లాసుల నీటిలో మూడు టేబుల్ స్పూన్ల టీపొడి, పది గులాబీ పువ్వులు వేసి పదినిమిషాలపాటు మరిగించాలి. తరువాత చల్లారనిచ్చి వడగట్టి డికాషన్‌ను సీసాలో పోయాలి. తలస్నానం చేసిన జుట్టుకు ఈ డికాషన్‌ను పట్టించి, టవల్ చుట్టుకో వాలి. నీటితో కడగకూడదు. ఇది కండీషనర్‌లా పనిచేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

## మార్కెట్

### జియో వార్షికోత్సవ ఆఫర్లు



దేశీయ టెలికం రంగ దిగ్గజం రిలయన్స్ జియో.. 8వ వార్షికో త్సవం సంద ర్భంగా గురువారం తమ కస్టమర్లకు పలు రిచార్జ్ ప్లాన్లపై ఆఫర్లను ప్రకటించింది. జియో. కామ్ వెబ్‌సైట్ వివరాల ప్రకారం ఈ నెల 5 నుంచి 10వ తేదీ మధ్య ఎవరైతే 3 నెలల ప్లాన్లు, ఏడాది ప్లాన్‌ను రిచార్జ్ చేసుకుంటారో వారికి రూ.700 విలువైన 3 ప్రయోజనాలను అందిస్తున్నట్టు తెలిపింది. వీటిలో 10 ఓటీటీలు, రూ.175 విలువైన 28 రోజుల వ్యాలిడిటీగల 10జీబీ డాటా ప్యాక్, ఉచిత జొమాటో 3 నెలల గోల్డ్ మెంబర్‌షిప్ ఉన్నాయి. కాగా, రూ.899, రూ.999లతో ఉన్న త్రైమాసిక ప్లాన్లు.. రూ.3,599తో ఉన్న వార్షిక ప్లాన్లకే ఈ ప్రయోజనాలు వర్తిస్తాయి. త్రైమాసిక ప్లాన్లలో కస్టమర్లకు రోజూ 2జీబీ డాటా ఉంటుంది. ఇక రూ.899 ప్లాన్ గడువు 90 రోజులైతే.. రూ.999 ప్లాన్ కాలవ్యవధి 98 రోజులు. అలాగే రూ.3,599 ప్లాన్ గడువు 365 రోజులు. రోజూ 2.5జీబీ డాటాను వాడుకోవచ్చు. 2016 సెప్టెంబర్‌లో ఉచిత వాయిస్ కాల్స్, చౌక ధరలకే ఇంటర్నెట్ సేవలతో భారతీయ టెలికం రంగంలోకి జియో సంచలనాత్మక ప్రవేశం చేసిన విషయం తెలిసిందే. 2జీ, 3జీలను పక్కనబెట్టి 4జీతో పరిచయమైంది. ఈ క్రమంలోనే కేవలం 170 రోజుల్లోనే 10 కోట్ల కస్టమర్ల మార్కును జియో తాకింది. అంతేగాక జియోఫోన్ (ఇంటిలిజెంట్ స్మార్ట్‌ఫోన్), జియోభారత్ (అల్ట్రా-అఫర్డబుల్ 4జీ ఫోన్), జియో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ (ఫిక్స్‌డ్ వైర్‌లెస్ బ్రాడ్‌బాండ్ ఆఫర్), పూర్తిస్థాయిలో 5జీ సర్వీసులనూ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి వార్షిక వాటాదారుల సమావేశంలో జియో యూజర్ల కోసం 100జీబీదాకా ఉచిత క్లౌడ్ స్టోరేజీని కూడా ముకేశ్ అంబానీ ప్రకటించిన సంగతి విదితమే. ఏఐ సాంకేతికతతో వివిధ ఫీచర్లను కస్టమర్లకు అందిస్తున్నట్టూ పేర్కొన్నారు.

## హ్యూందాయ్ నుంచి కొత్త కారు లాంచ్




మన దేశంలో హ్యూందాయ్ క్రెటా మోడల్ కు మంచి డిమాండ్ ఉంది. హ్యూందాయ్ మోటార్ ఇండియా కంపెనీ నుంచి అత్యంత అధికంగా అమ్ముడవుతున్న కారు కూడా ఇదే. కాగా ఈ కారును ఇప్పుడు హ్యూందాయ్ అప్ గ్రేడ్ చేసింది. హ్యూందాయ్ క్రెటా క్రైట్ లిమిటెడ్ ఎడిషన్ పేరిట దీనిని లాంచ్ చేసింది. రూ. 14.50లక్షలు(ఎక్స్ షోరూం) ప్రారంభ ధరతో దీనిని అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రత్యేకమైన ఎడిషన్ లో అత్యధికంగా స్టైలింగ్ మీద ఫోకస్ పెట్టారు. పాత క్రెటాతో పోల్చితే దీనిలో అనేక రకాల విజువల్ అప్ గ్రేడ్స్ కనిపిస్తున్నాయి. ఈ ఎస్ యూవీలో పాత మోడళ్లో ఉన్న మెకానికల్స్, డైమెన్షన్స్, పనితీరులో ఎలాంటి మార్పులు చేయలేదు. స్టైలింగ్, లుక్ విషయంలో ఏకంగా 21 మార్పులు చేసినట్లు ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**హ్యూందాయ్ క్రెటా నైట్‌లో కొత్తగా ఏమున్నాయంటే..** ఈ కొత్త మోడల్ స్టన్నింగ్ ఆల్ బ్లాక్ కలర్ కాంబినేషన్లో వస్తోంది. ఇన్ సైడ్, అవుట్ సైడ్ ఇదే కాంబినేషన్లో ఉంటుంది. ఎక్స్ టీరియర్ విషయానికి వస్తే డార్క్ థీమ్ డిజైన్ తో వస్తుంది. బ్లాక్డ్ అవుట్ గ్రిల్, స్కిడ్ ప్లేట్స్, మ్యాట్ బ్లాక్ హ్యూందాయ్ లోగో ఉంటుంది. సైడ్ ప్రొఫైల్ కూడా బ్లాక్ థీమ్ ఉంటుంది. బ్లాక్డ్ అవుట్ ఆర్వీఎం, రూఫ్ రెయిల్స్, 17 అంగు ళాల బ్లాక్ అల్లాయ్ వీల్స్ ఉంటాయి. స్పోర్టీ లుక్ కోసం బ్లాక్ సైడ్ సిల్స్, సీ పిల్లర్ గార్నిష్ ఉంటుం ది. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే కారు లోపల కూడా డార్క్ థీమ్ తోనే ఉంటుంది. ఆల్ బ్లాక్ క్యాబిన్, బ్రాస్ కలర్డ్ ఇన్ సర్ట్స్, మెటల్ పెడల్స్, లెదర్ తో కూడిన స్టీరింగ్ వీల్, గేర్ నాబ్ కి బ్రాస్ స్టిచ్చింగ్ ఇచ్చారు.

**హ్యూందాయ్ క్రెటా నైట్ ఇంజిన్..** ఇక ఇంజిన్ విషయానికి వస్తే రెండు ఇంజిన్ ఆప్షన్లతో వస్తోంది. 1.5 లీటర్ ఎన్ఏ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ తో పాటు సిక్స్ స్పీడ్ మాన్యువల్, ఐవీటీ, సిక్స్ స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఏటీలతో అందుబాటులో ఉంటుంది.

**హ్యూందాయ్ క్రెటా నైట్ ధరలు..** ఈ ప్రత్యేక ఎడిషన్ కారు వేరియంట్ ను బట్టి రూ. 14.50లక్షలు నుంచి రూ. 20.14లక్షల వరకూ ఉంటుంది. టైటాన్ గ్రే మ్యాట్ కలర్ కోసం రూ. 5000 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే డ్యూల్ టోన్ పెయింట్ కోసం రూ. 15,000 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. క్రెటా నైట్ పెట్రోల్ వేరియంట్లలో ఎస్(ఓ) ఎంటీ ధర రూ. 14.5లక్షలు, ఎస్(ఓ) ఐవీటీ వేరియంట్ ధర రూ. 17.42లక్షలు, ఎస్ఎక్స్(ఓ) ఐవీటీ ధర రూ. 18.88లక్షలు. అదే సమయంలో డీజిల్ ఇంజిన్లలో ఎస్(ఓ) ఏటీ ధర రూ. 17.58లక్షలు, ఎస్ఎక్స్(ఓ) ఎంటీ ధర రూ. 18.9లక్షలు, ఎస్ఎక్స్(ఓ) ఏటీ ధర రూ. 20.14లక్షల వరకూ ఉంటుంది. ఈ ధరలన్నీ ఎక్స్ షోరూం.

### ఈవీల సంస్థలకు రాయితీలు అవసరం లేదు: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



విద్యుత్‌తో నడిచే వాహన తయారీ సంస్థలకు రాయితీలు ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టంచేశారు. ప్రస్తుతం కొనుగోలుదారులు సొంతంగా ఈవీలు లేదా సీఎన్‌జీ వాహనాలను ఎంచుకునే స్థాయికి చేరుకున్నారని బీఎన్‌ఈఎఫ్ సమ్మిట్‌లో చెప్పారు. ప్రారంభంలో ఈవీల తయారీదారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా రాయితీలు ప్రకటించినట్లు, ఆ తర్వాతి క్రమంలో వీటికి డిమాండ్ ఊపందుకున్నదని, దీంతో ఉత్పత్తిపై పెట్టే ఖర్చులు తగ్గుముఖం పట్టడంతో సంస్థలకు ఇచ్చే రాయితీలు అనవసరమని మంత్రి వ్యాఖ్యానించారు. పెట్రోల్, డీజిల్ వాహనాల కంటే ఎలక్ట్రిక్ వాహనాలపై విధిస్తున్న జీఎస్టీ తక్కువ స్థాయిలో ఉన్నదన్నారు. హైబ్రిడ్స్ వాహనాలతోపాటు పెట్రోల్, డీజిల్ వాహనాలపై 28 శాతం జీఎస్టీని వసూలు చేస్తుండగా, అదే ఎలక్ట్రిక్ వాహనాలపై 5 శాతం విధిస్తున్నారు.

## టోల్ గేట్ల వద్ద ఆ మోసాలకు చెక్



జాతీయ రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు టోల్ గేట్లు కనిపిస్తాయి. అక్కడ వాహనాలను నుంచి టోల్ (పన్ను) వసూలు చేస్తుంటారు. వివిధ వాహనాల డ్రైవర్లు అక్కడ సిబ్బందికి డబ్బులు చెల్లిస్తూ ఉంటారు. సాధారణంగా జాతీయ రహదారులపై వేలకొలదీ వాహనాలు పరుగులు తీస్తుంటాయి. వీటిని టోల్ గేట్ల దగ్గర ఆపి డబ్బులు చెల్లించడం వల్ల సమయం పడుతుంది. అలాగే వెనుక నిలిచిన వాహనాలతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్ ట్యాగ్ విధానం తీసుకువచ్చింది. దీని ద్వారా వాహనం టోల్ గేట్ మీదుగా వెళ్లినప్పుడు మీరు లింక్ చేసిన ఖాతా నుంచి ఆటోమెటిక్‌గా టోల్ చార్జీ కట్ అవుతుంది. కాగా.. ఈ ఫాస్ట్ ట్యాగ్ సేవలను ఖాతాదారులకు అందించడానికి దేశ వ్యాప్తంగా 22 బ్యాంకులకు అనుమతి ఉంది. వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) కూడా ఒకటి.

**ఫాస్ట్ ట్యాగ్ అంటే...** ఫాస్ట్ ట్యాగ్ విధానంలో భాగంగా వాహనాల డోర్లపై స్టిక్లర్ అతికిస్తారు. ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీతో పనిచేసే ఆ స్టిక్కర్ ఉన్న వాహనం టోల్ గేట్ మీదుగా వెళ్లినప్పుడు యజమాని ఖాతా నుంచి టోల్ చార్జీ ఆటోటమెటిక్ గా కట్ అవుతుంది. అయితే కొందరు తమ పెద్ద వాహనాలకు చిన్న వాహనాల స్టిక్లర్ అతికించుకుని రాకపోకలు సాగిస్తున్నారు. దీనివల్ల వారికి టోల్ తక్కువ కట్ అవుతోంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఈ సమస్య పరిష్కారానికి ఎస్ బీఐ తన ఫాస్ట్ ట్యాగ్ విధానంలో కొత్త మార్పులు తీసుకువచ్చింది.

**ఎస్ 4 వాహనాల కోసం..** ఎస్ బీఐ పరిచయం చేసిన కొత్త ఫాస్ట్ ట్యాగ్ డిజైన్ తో టోల్ వెయిట్ టైమ్‌లను తగ్గించడంతో పాటు వాహనాల వ్యత్యాసాలను గుర్తించడానికి మరింత ఉపయోగపడతుంది. వెహికల్ క్లాస్ (వీసీ-04) విభాగంలో ఎస్ బీఐ ఫాస్ట్‌ట్యాగ్ కోసం కొత్త డిజైన్‌ను ప్రవేశపెట్టింది. చిన్న వాహనాలకు సంబంధించిన ఫాస్ట్ ట్యాగ్ లను కొందరు పెద్ద వాహనాలకు అతికించి టోల్ గేట్లు మీదుగా వెళ్లిపోతున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయానికి నష్టం కలుగుతుంది. దీంతో ఎస్ బీఐ చిన్న వాహనాల (ఎస్ 4) కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్యాగ్ ను డిజైన్ చేసింది.

**ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీ..** ఎస్ బీఐ ఫాస్ట్ ట్యాగ్ అనేది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీతో పనిచేసే సాధనం. లింక్ చేసిన ప్రీపెయిడ్, సేవింగ్స్ ఖాతా నుంచి నేరుగా టోల్ చెల్లింపులు జరుగుతాయి. దీన్ని వాహనం విండ్ స్క్రీన్‌పై అతికిస్తారు. జీపులు, కార్లు, వ్యాన్లు (క్లాస్ 4) తదితర వాహనాలకు ఎస్ బీఐ కొత్త ఫాస్ట్‌ట్యాగ్ డిజైన్ ఉపయోగపడుతుంది. వాహనం గుర్తింపును మెరుగుపరచడం, టోల్ వసూలు ప్రక్రియను వేగవంతం చేయడం, ప్రయాణ సమయాన్ని తగ్గిడం దీని ప్రధాన లక్ష్యాలు. కొత్త ట్యాగ్ ఆగస్ట్ 30వ తేదీ నుంచి అందుబాటులోకి వచ్చింది.

**ప్రయోజనాలు..** టోల్ ప్లాజా ఆపరేటర్లు గేట్ వద్ద వాహనాలను సరిగ్గా గుర్తించేందుకు మెరుగైన డిజైన్ ఉపయోగపడుతుంది. టోల్ చెల్లింపులు వేగంగా ప్రాసెస్ జరుగుతాయి. ప్రయాణం సమయం ఆలస్యం కాకుండా ఉంటుంది. కొత్త ఫాస్ట్‌ట్యాగ్ విధానంలో టోల్ ఛార్జీల విధానం పారదర్శకంగా ఉంటుంది. పెద్ద వాహనాలకు చిన్నవాహనాల స్టిక్లర్లు అతికించుకుంటే వెంటనే గుర్తిస్తారు. దీనివల్ల ప్రభుత్వానికి, టోల్ రాయితీదారులకు ఉపయోగం కలుగుతుంది.

## గణపతి ఉత్సవాలకు డీజే నిషేధం

**-వెల్లడించిన ఆర్డీఓ,ఎసిపి**



**మంథని సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
గణపతి నవ రాత్రి ఉత్సవాలను డీజే నిషేధించినట్లు మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ లు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ఏ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండప నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏసిపి అన్నారు. మండపాల వద్ద పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేలా డీజేలు పెట్టవద్దని పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు మతాలకతీతంగా పాల్గొని ప్రశాంతంగా నిమజ్జనం అయ్యేలా భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. అదే విదంగా ముత్తారం రామగిరి పోలీస్ స్టేషన్ లో సైతం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీఐ రాజు, ఎస్సైలు రమేష్, నరేష్ చంద్రకుమార్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఇరిగేషన్ ఏఈ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో విజేతలకు బహుమతుల ప్రధానం



**మంథని సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో కాకతీయ పాఠశాలలో విజేతలకు మహా న్యూస్ ఆధ్వర్యంలో మహనీయుల చరిత్రను వివరించిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మహా న్యూస్ మహా వందన కార్యక్రమం ఆగస్టు 15 నిర్వహించిన సందర్భంగా మహనీయుల చరిత్రను వివరించిన విద్యార్థులందరికీ ప్రశంస పత్రం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.మహా న్యూస్ ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల్లో ఉండే ప్రతిభను గుర్తించినందుకు మహా న్యూస్ కు మా విద్యార్థులు అందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా శిక్షణ తరగతులు ప్రారంభం



**మంథని సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలం లోని ఖమ్మంపల్లి ప్రభుత్వ పాఠశాలలో యోగా శిక్షణా తరగతులు ప్రారంబించినట్లు ప్రధానోపాధాములు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం, ఎకాగ్రతతో పాటు జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో యోగా మాస్టర్ మల్లయ్య ఉపాధ్యాయులు సునీత, శైలజ తో పాటు తదితరులు ఉన్నారు.

## కన్నాల ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతుల తయారీ



**మంథని సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
మంథని మండలంలోని కన్నాల జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులు మట్టి గణపతులని తయారీ చేశారు. శనివారం వినాయక చవితిని పురస్కరించుకొని ఎకో ఫ్రెండ్లీ గణపతి వినియోగించడం లక్ష్యంగా విద్యార్థులచే మట్టి వినాయకులను తయారీని ప్రోత్సహించినట్లు ప్రధానోపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్ తెలిపారు.

## ఉచితంగా హెూమియో మందులు పంపిణీ



**మంథనిటౌన్, సెప్టెంబర్ 06 ( నినాదం):**
గ్లోబల్ హెూమియోపతి ఫౌండేషన్, సువర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని సిరి హెూమియో క్లినిక్ లో సీజనల్ వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వీధుల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలకు హెూమియో డాక్టర్ కొట్టె సిరిని మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దుద్దిళ్ల గణపతి,సువర్ణ రాజేందర్, గట్టు నాగన్న, ఎరువాక సదానందం పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం...

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్ ):**
వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన బంకమట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలంతా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణలో, కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడంతో చెరువులు, జలాశయాలు కలుషితం కాకుండా రక్షించబడతాయని, బంకమట్టి వినాయకులను పూజించడం మన సంస్కృతి అని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో రూపొందించిన వినాయక విగ్రహాలకు వివిధ రసాయనాల కలయికతో చేసిన రంగులు వేసి తయారు చేసిన వాటిని నిమజ్జనం చేసినప్పుడు తొందరగా నీటిలో, మట్టిలో కలవకపోవడంతో నీరు, నేల కలుషితమవుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, జల వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మట్టితో తయారు చేసి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం చెరువు మట్టి గణపతి మట్టి సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండల అధికారి నాగేశ్వర్రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అధికారుల సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, పర్యావరణ పరిరక్షకుడు గుండేటి యోగేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
మట్టి వినాయకులను పూజిద్దాం,పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని ఐపీ ఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ,సంజీవ్ కు మార్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు సు ల్తానాబాద్ పట్టణంలోని ఐపీఎస్ పాఠశాల ఆవ రణలో విద్యార్థులచే స్వయంగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి,తల్లిదండ్రులకు వితరణ చేశారు.విద్యార్థులు వినాయక ప్రతిమలను తయారు చేసి,రంగులద్దిచాలాఉత్సాహం తో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పాఠశాల చై ర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియలు విద్యార్థులు ప్రతిమలు తయారు చేసే నై పుణ్యాన్ని చూసి వారిని అభినందించారు.వి ద్యార్థులు మట్టి వినాయకులను పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, రసాయనాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో త యారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణ సమతు ల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని,విద్యార్థులకు విద్యార్థి దశ నుండే సమాజం పట్ల అవగాహన కల్పిస్తే, భవిష్యత్తులో వారే రూపకర్తలుగా వ్యవ హరిస్తారని, ఐపీఎస్ పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఐపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు,వి ద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుట ప్రజలందరి బాధ్యత



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
పర్యావరణాన్ని పరిరక్షించుట ప్రతి ఒక్కరి బా ధ్యతఅని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు.సుల్తానాబాద్ యువ సంకల్ప ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ఉచిత మ ట్టి వినాయక విగ్రహా లను పంపిణీ చేశారు.గత 16వ సంవత్సరాలనుండి1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల కిం దట మొదలుపెట్టిన ఈ మహా యజ్ఞం ప్రతి సం వత్సరం సుల్తానాబాద్ ప్రాంత ప్రజలకు ఉచిత మట్టి వినాయక విగ్రహా లను ఇవ్వడం జరుగు తుందని చెప్పారు .ప్రజల్లో ఒక అవగాహన తీ సుకురావడం కోసం నా సొంత డబ్బులతోటి ఈ మట్టి వినాయక విగ్రహాలను తెప్పించి ఇక్కడ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ త మ ఇండ్లలో మట్టి వినాయక విగ్రహాలను పూజిం చాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని మాన వుడు జన్మ ఎక్కేటప్పుడు దేవుని దగ్గర ఏవైతే వరాలు తీసుకొని వస్తాడు ప్రతి జీవి కూ డా అలాగే వరాలుతీసుకొనివస్తుందనిమనమై తే స్వేచ్ఛ స్వతంత్ర తోటి ఎలా బతుకు తున్నా మో అలాగే నీటిలో ఎన్నో జీవరాసులు జీవిస్తూ ఉంటాయని వాటిని హరించే హక్కు ఎవరికీ లే దని మనకైతే దేవునికి మొక్కి మోక్షము ఇయ్యాలని కలర్ విగ్రహాలతోటి నీటిలో వేయడం వల్ల నీటిలో ఎన్నో జీవరాసులు ఉంటాయని ఈ కెమి కల్ తో కూడిన విగ్రహాలను పూజించి నీటిలో వేయడం ద్వారా ఎన్నో జీవులు మరణానికి మనం కారణ మవుతామని దీన్ని ఉద్దేశించి గత 15 సం వత్సరాలుగామట్టి వినాయకవిగ్రహాలు ఉచి తం గా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు.ఈ కా ర్యక్రమంలో కొండ బత్తుల ఆంజనేయులు-రక్షి త, తుమ్మ వెంకటేశం,ఫౌండేషన్ ప్రధాన కార్య దర్శి తుమ్మ నిశాంత్ సామాజిక కార్యకర్త గాల పెల్లి కుమార్,పురోహితులు వీరాచారి,అల్లంకి సంపత్,శ్రీరాముల కమలాకర్,మాదురి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
వినాయక చవితి పండగను పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆ ధ్వర్యంలో లయన్ వలస స్వరూప-నీలయ్య సౌ జన్యంతో మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామ మార్కండేయ దేవాలయంలో 200 మట్టి గణప తి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చే శారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లా డుతూ రసాయనాలు,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో త యారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి విఘా తం కలిగిస్థాయని,స్వచ్ఛమైన మట్టితో చేసిన వి గ్రహాలు పవిత్రతకు, ఆధ్యాత్మికతకు దోహదం చే స్తాయని తెలుపుతూప్రజలందరికీమట్టివినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో భక్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్,జూలూరి అశోక్,దేవాలయ క మిటీ సభ్యులు భాస్కర్,లింగమూర్తి,కిషన్,రవీందర్,శంకరయ్య తోపాటు భక్తులు పాల్గొన్నా రు.

## నాణ్యతలేని వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి




**బెల్లంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఐఎస్ఐ ముద్రలేని వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు ఎంసిపిఐ (యు) నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతు పట్టణంలో వాటర్ ప్లాంట్ లో ఐఎస్ఐ ముద్రలు లేక ఇష్టానుసారంగా ధనార్జనే ధ్యేయంగా వాటర్ ప్లాంట్ యజమానులు ఇష్టానుసారంగా కెమికల్స్ ఎక్కువ తక్కువ వాడుతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.పట్టణంలో మినరల్ వాటర్ పేరిట జరుగుతున్న దోపిడిని,ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ఐఎస్ఐ ముద్ర లేని వాటర్ ప్లాంట్ లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వాచ్చరించారు.వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు ఆరేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్ ):**
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజీవ్ నగర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేసినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జనాభాను ఉప కేంద్రంలో వారీగా వివిధ భాగాలుగా విభజించి అన్ని ఆరోగ్య కార్యక్రమాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని శ్రీమతి అపర్ణ సి ఓ కు మరియు మహేందర్ ప్రోగ్రాం మేనేజర్ కు కార్యక్రమాన్ని వారం రోజుల లోపల అందజేయాలని ఆదేశించినారు అదేవిధంగా పి ఎస్ సి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మందుల వివరములు వ్యాక్సిన్ ల వివరముల గురించి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగ్యూ కేసులు వాటిపై తీసుకుంటున్న చర్యలపైన సంతృప్తి వ్యక్తం చేసినారు 15 రోజుల లోపల పట్టణ ఆరోగ్య కేంద్రం తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రశాంతి డిపిఓ డాక్టర్ అశోక్ వైద్యాధికారి అపర్ణ సి ఓ మహేందర్ ప్రోగ్రామ్ మేనేజర్ అందరూ సమన్వయంతో అన్ని కార్యక్రమాలు జరిగి విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్ట్

**-పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 6:**
పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద భద్రత కారణాల దృష్ట్యా త్వరలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు ఏసిపి కృష్ణ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని సందర్శించి పోలీస్ అట్ పోస్ట్ కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం ఆస్పత్రిలో రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సిఐలు అనిల్, రమేష్, పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ




**మంథని సెప్టెంబర్ 6( నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో మట్టి గణపతులు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలు పూజించాలని, ఎన్‌యూఐ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తాయన్నారు. వీటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా చెరువులో నీరు కలుషితం అయి అందులోని చేపలు, ఇతర ప్రాణులు చనిపోతాయన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను మట్టి విగ్రహాలు, ప్రతిమలు ప్రతిష్టించి పూజించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సిని సందర్శించిన తానిపర్తి స్రవంతి మోహన్ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రా థమిక ఆరోగ్య కేంద్రంను రాజా మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు సందర్శించారు . సందర్భంగా మెడికల్ ఆఫీస ర్ క్రిస్టియానాను కలిసి మండలంలో ని గ్రామాలలో ముప్పిరి తో ట,ధూళి కట్ట ఇతర గ్రామాలలో ప్రజలకు పెద్ద ఎ త్తున సీజనల్ వ్యాధుల (చికెన్ గున్యా,డెంగు) వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే మెడి కల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. అ నంతరం తానిపర్తి మోహన్ రావు (టీఎంఆర్) పుట్టినరోజు సందర్భంగా టిఎంఆర్ ఫౌండే షన్ తరుపున 20వేల రూపాయల చెక్కును ఎలిగే డు పీహెచ్సీ సెంటర్ రోగులకి అవసరయ్యే విధం గా ప్రాథమిక అవసరాలకు ఉపయోగపడేలా మె డికల్ ఆఫీసర్ కి మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్రావు అందజేసారు.వారితో పాటు హాస్పిటల్ స్టాఫ్ నాయకులు పోచాలు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలో శనివారం నుండి జరిగే వినాయక చవితి పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ ఆదేశాలు జారీ చేశారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్ డి ఓ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ,నిమజ్జనం,వినాయక మండపాల వద్ద తీసుకోవలిసిన జాగ్రత్తలపై స్థానిక అధికారులు,వివిధ మండపాల నిర్వాహకులు,ప్రజాప్రతినిధులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించుకునేలా అందరు సహకరించాలని అన్నారు.

# ఎన్‌కౌంటర్లకి మావోయిస్టు అగ్ర నేతలే కారణం

## భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు ఆదివాసీ సాయుధ సభ్యులు చనిపోయారని, వీరి చావుకి మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర నాయకులే కారణమని జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు తెలిపారు. ఆ మేరకు ఎస్‌పి మీడియాకి శుక్రవారం ప్రకటనను విడుదల చేశారు. మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకులు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సురక్షిత ప్రాంతంలో తలదాచుకుంటూ అమాయకులైన క్రింది స్థాయి కేడర్‌ను తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికి పావులుగా వాడుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలను పొందుతూ ఆదివాసీ ప్రజలు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు. బలవంతపు వసూళ్లే లక్ష్యంగా నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకత్వం చట్టవ్య తిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని తెలిపారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన క్రింది స్థాయి కేడర్‌ను రెచ్చగొడుతూ వారి చేతికి ఆయుధాలను ఇచ్చి పోలీసులపైకి ఉసి గొల్పి వారి ప్రాణాలను కోల్పోయే విధంగా మావోయిస్టు నేతలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు అమాయకులైన ఆదివాసీ ప్రజలకు అందకుండా చేస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారన్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలకు వారిని దూరం చేస్తూ, అమాయక ఆదివాసీ యువతీ యువకులను బలవంతంగా తమ పార్టీలోనికి చేర్చుకొని వారి చేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ, వారి అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేస్తున్నారని తెలపారు. ఆదివాసీ ప్రజల అభివృద్ధికి దోహదపడే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హెచ్చరించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు క్రింది స్థాయి కేడర్ ను చిత్రహింసలకు గురిచేస్తున్నారని తెలిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి, వారికి జీవనోపాధిని కల్పించే బాధ్యత పోలీసుశాఖ తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు తిరస్కరించిన సిద్ధాంతాలను నక్సల్స్ వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవితాన్ని గడపాలని కోరారు. కేంద్ర కమిటీ సభ్యుడికి 25 లక్షల రూపాయలు, రాష్ట్ర కమిటీ సభ్యుడికి 20 లక్షల రూపాయలు, జిల్లా కమిటీ సభ్యుడికి 8 లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యుడికి 4 లక్షల రూపాయలను ప్రభుత్వం పునరావాస సహాయం కింద ప్రకటించడం జరిగిందని తెలిపారు. లొంగిపోయిన వారికి సత్వరమే ఇట్టి నగదును అందజేసి వారికి ఉపాధి అవకాశాలను కల్పించి సమాజంలో గౌరవంగా జీవించే విధంగా పోలీసుశాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్‌పి తెలిపారు.

## డీసీసీబి సీఈఓ లక్ష్మయ్య సస్పెండ్

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 06(నినాదం న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (డీసీసీబీ) సీఈఓ లక్ష్మయ్యను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కంప్యూటర్ల కొనుగోలులో అక్రమాలను నిలువరించ చకపోవడం, ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా 920 మంది రైతుల



రుణాలను సకాలంలో ఆన్లైన్లో నమోదు చేయకపోవడం తో సదరు రైతులు రుణమాఫీకి దూరమయ్యారు. దీంతో క్షేత్రస్థాయిలో విచారించిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈయన సీఈఓగా పదవి భాధ్యతలు చేపట్టినప్పటి నుండి బ్యాంక్లో అవినీతి కార్యకలాపాలు నియంత్రించడం, సిబ్బంది పనితీరును మెరుగు పర్చరనే పేరుంది. కాగా కొందరు రాజకీయ నాయకులు చేసిన తప్పిందం వల్ల చివరికి సీఈఓ సస్పెండ్ కావాల్సిన సరిస్థితి ఏర్పడింది.













## మట్టి గణపతిని పూజిద్దాం! పర్యావరణాన్ని కాపాడుదాం!!



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 6 (నినాదం):** పర్యావరణాన్ని కాపాడేందుకు సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణం కాలు ష్యాన్ని నివారించేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చి విగ్రహాలను ఉచి తంగా పంపిణీ చేస్తూనే ప్రచారాన్ని చేపట్టాయి. దీంతో వందలాది మంది భక్తులు మట్టి విగ్రహాలను తొమ్మిది రోజులపాటు పూజలు చేసేందుకు సిద్ధమయ్యారు.

## ప్రజలకు పుస్తకాలను చేరువ చేయాలి

### అన్నింటికీ గూగులు చూడడం సరికాదు - పాఠశాలల్లో గ్రంధాలయాను విస్తరించాలి

**హైదరాబాద్:** పుస్తకం హస్తభూషణం అన్నారు. ఇంటర్‌నెట్,స్మార్ట్ ఫోర్ మాయలో పడి మనం అంతా పుస్తక పఠనాన్ని మర్చిపోయాం. ప్రతిదీ గూగుల్ చూసిపెడుతుందన్న భావనలో ఉన్నాం. కానీ పుస్తక పఠనంతోనే మస్తిష్కం వికసిస్తుంది. మనం మరచిపోతున్న ఈ అలవాటును జ్ఞప్తికి చేసుకునేలా పుస్తక ప్రదర్శనలు ఉపయోగపడుతున్నాయు. అక్కడక్కడా ఏర్పాటు చేస్తున్న బుక్‌ఫెయిర్‌లు మళ్లీ ఆనదదాన్ని నింపుతున్నాయి. ఆసక్తిని పంచుతున్నాయి. డిజిటల్ యుగంలోనూ పుస్తకాలకు ప్రాముఖ్యత ఇంకా కొనసాగుతుంది. అక్షరాభ్యాసంతో ఆరంభమయ్యే ఈ అభిరుచి నిరంతరం నిరాఘాటంగా కొనసాగించాలి.పుస్తకాలు ప్రియమైన నేస్తాలు. డిజిటల్ యుగం లోనూ పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత కొనసాగుతూనే ఉంటుంది. పుస్తకం ఒక విజ్ఞాన భాండాగారం. ఎప్పటికప్పుడు మన అవగాహనను పెంచుకోవడానికి అది అందించే విజ్ఞానం ఉపకరిస్తుంది. విజ్ఞానాన్ని పెంచుకోవడంతో బాటు, మనలో మనల్ని తెలుసుకునేలా చేస్తుంది. పుస్తకం మనచుట్టూ ప్రపంచాన్ని మనం తెలుసుకునేలా చేసే అపురూప సాధనంగా చూడాలి. అంతర్లీనంగా పుస్తకం అందించే విజ్ఞానం మన సామాజిక జీవనాన్ని నిర్దేశిస్తుంది. ఎన్నిపుస్తకాలు చదివితే అంతగా విజ్ఞానం అబ్బుతుంది. అందువల్ల పుస్తక ప్రియులు ఎలాగూ పఠనం చేస్తారు. ఆ అలవాటు లేనివారు సైతం అలవాటుచేసుకుంటే తమజ్ఞానాన్ని పెంచుకోగలుగుతారు. అందువల్ల పాటశాల స్థాయిలోనే రకరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక ల్కైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.

## చిత్తశుద్ధితో పనిచేయాలి - కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల సెప్టెంబర్ 6(నినాదం న్యూస్):** తహసీల్దార్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల సేవల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పదోన్నతులు పొందిన తహసీల్దార్లతో కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు శుక్రవారం జిల్లా నుంచి తహసీల్దార్లుగా పదోన్నతులు పొందిన వారు కలెక్టర్ ను, అడిషనల్ కలెక్టర్ రాం బాబు, ఏవో.పుప్పాల హన్మంత్ రావులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్,టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,కార్యదర్శి నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా కోశాధికారి చెలుకల కృష్ణ, ట్రెసా మాజీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ గేయరచయిత వడ్డేపల్లి కృష్ణ కన్నుమూత

ప్రముఖ సినీ గీత రచయిత వడ్డేపల్లి కృష్ణ-76 కన్నుమూశారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితమే ఆయన తెలుగు సినీ రచయితల సంఘం ఆయన్ని జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. వడ్డేపల్లి కృష్ణ సిరిసిల్లలో చేనేత కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్ నాగోల్‌లో స్థిరపడ్డారు. తొలుత పోస్టుమెన్ ఉద్యోగం చేశారు. 'పిల్ల జమీందార్' చిత్రంలో 'నీ చూపులోన విరజాజి వాన', 'భైరవ ద్వీపం' చిత్రంలో అంబా శాంభవి లాంటి ఆణిముత్యాల్లాంటి పాటలను రచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జయ జయహే తెలంగాణ నృత్య రూపకం రచించగా అన్ని వేదికలపైనా ఆ నృత్య రూపకం మార్మోగింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు వడ్డేపల్లి. దర్శకుడిగా రెండు సినిమాలు చేశారు. ఆయన దర్శకత్వం వహించిన 'ఎక్కడికి వెళ్తుందో మనసు' చిత్రంలో సాయికుమార్ హీరోగా నటించారు. బలగం సినిమాలో స్వయంగా నటించారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం షార్ట్ ఫిల్మ్‌కి అంతర్జాతీయంగా పలు పురస్కారాలు దక్కాయి. సి. నారాయణ రెడ్డి ఏంటో ఇష్టపడే వ్యక్తి రచయిత వడ్డేపల్లి కృష్ణ. బతుకమ్మ, రామప్ప రమణీయం లాంటి అనేక లఘు చిత్రాలకు నంది పురస్కారాలు అందుకున్నారు. పది వేల లలిత గీతాలను పరిశీలించి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆయన రాసిన వందల్లో లలిత గీతాలను ఆకాశవాణి, దూరదర్శన్‌లో ప్రసారమయ్యాయి. 40కి పైగా నృత్య రూపకాలు రాశారు. ఎన్నో పుస్తకాలు ప్రచురించారు. వడ్డేపల్లి కృష్ణ మరణం పట్ల సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

## మనం ముందు జాగ్రత్త పడాలి

### క్యాస్టింగ్ కౌచ్‌పై ఆదాశర్మ



ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అంశంపై అదా శర్మ స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఎప్పుడైన క్యాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొన్నారా..? అన్న ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. 'నిజం చెప్పాలంటే.. నేను నేల మీదనే కూర్చున్నాను.. సోఫా(కౌచ్)లో కూర్చోవాలని అనుకోలేదు' అన్నారు. 'మనం సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. ఎవరైనా మనతో తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి. ఆ సమయంలో మనం ఏం చేయాలనేదానిపైనే దృష్టి పెట్టాలి. పక్కవారి అభిప్రాయాలను తీసుకోకూడదు. ఏ రంగంలోనైనా సపోర్ట్ నెట్‌వర్క్ కలిగి ఉండడం ముఖ్యం. నాకు మద్దతు ఇచ్చేవారు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నందుకు సంతోషిస్తున్నాను' అని వివరించారు. 2008 నుంచి ప్రారంభమైన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నట్లు అదా వివరించారు. ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు సాగినట్లు చెప్పారు. 'హార్ట్ ఎటాక్'తో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టారు నటి అదాశర్మ. 'సన్నాఫ్ సత్యమూర్తి', 'గరం', 'క్షణం', 'కల్కి' చిత్రాల్లో నటించారు. గతేడాది విడుదలైన 'కేరళ స్టోరీ' ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అదా నటించిన 'ది గేమ్ ఆఫ్ గిర్గిత్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో మరో మూవీ



ఇటీవలే సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని. ఆగస్టు 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వచ్చిన చిత్రం అంటే సుందరానికి. ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే రెండోసారి వచ్చిన సరిపోదా శనివారం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే నాని, వివేక్ ఆత్రేయ ముచ్చటగా మూడో సినిమా చేయబోతున్నారా..? అంటే తాజా అప్‌డేట్ అవుననే చెబుతోంది. ఈ మూవీ సక్సెస్ మీట్‌లో నాని మాట్లాడుతూ.. సినిమాను విజయవంతం చేసిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశాడు. అంతేకాదు తాను వివేక్ ఆత్రేయతో మరో సినిమా కూడా చేయబోతున్నానని ప్రకటించాడు.



రాబోయే సినిమా కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతుందని కూడా చెప్పి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ఈ కామెంట్స్‌తో నానిని ఇక ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్‌లో చూసేయొచ్చని తెగ సంబరాలు చేసుకుంటున్నారు అభిమానులు, మూవీ లవర్స్. నాని ఇప్పటికే హిట్ 3 సినిమా ప్రకటించాడని తెలిసిందే. హిట్ ఫ్రాంఛైజీలో శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మే 1 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా చేయబోతుండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్



సాయి దుర్గ తేజ్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రోహిత్ కేపీ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది. మేకర్స్ చాలా రోజుల తర్వాత కొత్త అప్‌డేట్ అందించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోన్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఐశ్వర్యలక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వసంత పాత్ర లుక్ షేర్ చేశారు. నిర్మానుష్య ప్రదేశంలో కనిపిస్తున్న ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో సాయి తేజ్ ఒక యోధుడి పాత్రలో నటిస్తున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ప్రస్తుతం ఈమూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది.

నినాదం సినిమా

## చిత్రసీమకు మరో వారసుడు

### ఎంట్రీ ఇచ్చిన బాలయ్య తనయుడు మోక్షజ్ఞ



నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సమయం వచ్చేసింది. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం చేశారు. యంగ్ ప్రశాంత్ వర్మ బాలయ్య కుమారుడిని వెండితెరకు పరిచయం చేయనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'సింబా ఈజ్ కమింగ్' అంటూ మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా సినిమాలో ఆయన లుక్‌ను విడుదల చేశారు. దీంతో అభిమానులు విషెస్ చెబుతున్నారు. తొలి సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.రెండు రోజులుగా ప్రశాంత్ వర్మ వరుస పోస్టలతో మోక్షజ్ఞ ఎంట్రీ గురించి హింట్ ఇస్తూ వచ్చారు. 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది', 'వారసత్వాన్ని ముందుకుతీసుకెళ్లే అద్భుత క్షణం' అంటూ వరుస పోస్టలు పెట్టారు. తాజాగా మోక్షజ్ఞ లుక్‌ను పంచుకొని తన తర్వాత సినిమా హీరో అంటూ బాలయ్య వారసుడిని పరిచయం చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్‌గా రానున్న సినిమాలో మోక్షజ్ఞ అలరించనున్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్టులు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఏడాదికి ఒక సినిమా కచ్చితంగా విడుదల చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పుడు ఈ సినిమా కథ ఏమై ఉంటుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288,